వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, ఫిబ్రవరి 19, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

అన్నారం బ్యారేజీ ఖాళీ

మరమ్మతుల కోసం గేట్లు ఎత్తివేత

దిగువకు రెండువేల క్యూసెక్కుల నీరు తరలింపు

అరమీటరు ఎత్తున ఇసుక మేటలు

కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధి అన్నారం(సరస్వతీ) బ్యారేజీలో మరమ్మతుల కోసం ఇంజనీరింగ్ అధికారులు గేట్లు ఎత్తి నీటిని ఖాళీ చేశారు. బ్యారేజీ సమగ్ర సర్వే కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నుంచి ఆదివారం వరకు బ్యారేజీలోని 10-15 గేట్లు ఎత్తి పూర్తి నీటిని రెండువేల క్యూసెక్కుల నీటిని దిగువకు తరలిస్తున్నారు. నీటిని పూర్తిగా ఖాళీ చేయడంతో బ్యారేజీ పొడవునా 1.6 కిలోమీటర్ల దూరం వరకు లక్ష క్యూబిక్ మీటర్ల మేర గేట్ల వద్ద అర మీటరు ఎత్తులో ఇసుక పేరుకుంది. దీంతో బ్యారేజీలో సమగ్ర సర్వే చేసేందుకు వీలవుతుందా అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక తీయకపోతే ఫౌండేషన్, పియర్, ర్యాఫ్ట్‌ల కింద ఖాళీ ప్రాంతం ఎక్కడ ఎంత మేర ఉందనేది తెలియదని ఇంజనీర్లు చెబుతున్నారు. ఇసుక తొలగించిన తరువాతనే సీపేజీ లీకేజీపై విశ్లేషణ సాధ్యం అవుతుందని అంటున్నారు. గేట్లు కూడా పాడైపోయినట్లు సమాచారం.

తెలంగాణ అంతటికీ వర్తించేలా మాస్టర్ ప్లాన్

హైదరాబాద్ రింగు రోడ్డు చుట్టూ రైలు వసతి

ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య చైనా మాదిరి శాటిలైట్ టౌన్‌షిప్‌లు

అగ్నిమాపక శాఖలో త్వరలో వెయ్యి పోస్టుల భర్తీ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

నానక్‌రాంగూడలో అగ్నిమాపక శాఖ ప్రధాన కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్: వేగవంతమైన అభివృద్ధికి రాష్ట్రం మొత్తానికి మెగా మాస్టర్ ప్లాన్ ఉండాలనేది తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు 2050-మెగా మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై ఆలోచన చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు ప్రభుత్వాలు హైదరాబాద్ మహానగరం వరకే బృహత్తర ప్రణాళికలు తయారు చేశా యని.. తాము దీనికే పరిమితం చేయదల్చుకోలేదని చెప్పారు. తెలంగాణ మొత్తం ఒక నగరం లాంటిదని.. రాష్ట్రంలో 40 శాతం పట్టణీకరణ ఉందని అన్నారు. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్, ఖమ్మం మినహా ఎక్కడికైనా 2-3 గంటల్లో చేరుకోవచ్చన్నారు. రింగ్ రోడ్డు మొత్తం రైలు వసతి కల్పిం చాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం హైదరాబాద్ నానక్‌రాంగూడలో క్రెడాయ్ ఇచ్చిన రూ. 17 కోట్లతో నిర్మించిన అగ్నిమాపక శాఖ ప్రధాన కార్యాలయం, కమాండ్ కంట్రోల్ సెంటర్ నూతన భవనాన్ని సీఎం ప్రారంభించారు. కిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం రూ.1.5 కోట్లతో కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కింద నిర్మించిన సనత్‌నగర్ అగ్నిమాపక కేంద్రాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఆసుపత్రి సీఎండీ డాక్టర్ బి.భాస్కరరావును అభినందించారు. అనం తరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "ఓఆర్ఆర్ లోపల వరకు అర్బన్ తెలంగాణ, ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ (ప్రాంతీయ రింగు రోడ్డు) వరకు పెరి అర్బన్ తెలంగాణ, ఆర్ఆర్ఆర్ నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకు రూరల్ తెలంగాణగా విడగొట్టి అభివృద్ధి చేయనున్నాం. ఈ మూడింటిలో ఏయే మౌలిక వసతులు ఉండాలో భాగస్వామ్య పక్షాల నుంచి సలహాలు, సూచనలు తీసుకోనున్నాం. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆ ర్‌ల మధ్య క్లస్టర్లుగా విభజించి.. నగరాలుగా అభివృద్ధి చేయాలనేది మా ఆలోచన.

మౌలిక వసతుల రంగాన్ని ప్రోత్సహిస్తాం

చైనాలో ప్రపంచంలో ఎలాంటి వస్తువు కావాలన్నా దొరికేలా సిటీలను అభివృద్ధి చేశారు. ఇక్కడా అలాగే చేయాలనుకుం టున్నాం. పది, పదిహేను శాటిలైట్ టౌన్‌షిప్‌లను పెద్దఎత్తున చేపట్టాలని.. మౌలిక వసతుల రంగాన్ని ప్రోత్సహించాలనేది మా విధానం. ఫార్మా సిటీని తరలిస్తున్నారని కొందరు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారు. ఫార్మా సిటీ కాకుండా ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. అంతర్జాతీయ విమానాశ్రయానికి కూతవేటు దూరంలో బల్క్ డ్రగ్ ఫార్మా రెడ్‌జోన్ పరిశ్రమలు పెడితే భూగర్భ జలాల కాలుష్యంతో నగరం మనుగడ ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఇలాంటి వాటిని అమెరికాలో ఇతర ప్రాంతాలకు తరలించారు. ఫార్మా సిటీ ప్రాంతంలోని 25 వేల ఎకరాల్లో నూతన నగరం నిర్మించాలని.. ఆరోగ్య, పర్యాటక, విద్యుత్ బ్యాటరీలు, స్పోర్ట్స్, ఐటీ, కాలుష్యరహిత ఫార్మా క్లస్టర్లుగా చేయాలనేది మా ఆలోచన. హైదరాబాద్ చుట్టూ 14 జాతీయ, రాష్ట్ర రహదారులు ఉన్నాయి. అక్కడ 2-3 వేల ఎకరాల విస్తీర్ణంలో 10-15 కంపెనీలతో ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ సంకల్పం. 25 వేల ఎకరాల విస్తీర్ణంలో ఒకేచోట - మిగతా 2వ పేజీలో

విద్యార్థినుల ఆత్మహత్యల కలకలం!

హైదరాబాద్‌లో ఇమాంపేట గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య

వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరి బలవన్మరణం

బాలికల మరణాలకు అంతుచిక్కని కారణాలు

వరుస ఘటనలతో తల్లిదండ్రుల్లో ఆందోళన

సూర్యాపేట రూరల్: సూర్యాపేట జిల్లా ఇమాంపేట వద్ద గల ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినుల వరుస ఆత్మహత్యలు తీవ్ర కలకలం రేపుతు న్నాయి. వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్యలకు పాల్పడటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదే పాఠశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం బైపీసీ చదువుతున్న విద్యార్థిని వైష్ణవి ఈ నెల 10న హాస్టల్ గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. మృతురాలి బంధువులు, విద్యార్థి సంఘాలు ధర్నాలు చేయడంతో దిగివచ్చిన ప్రభుత్వ అధికారులు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీని సస్పెండ్ చేశారు.

సెలవులు ఇవ్వడంతో..: వైష్ణవి ఉదంతం మరువకముందే తాజాగా ఇదే పా ఠశాలలో పదవ తరగతి చదువుతున్న సూర్యాపేట జిల్లా మోతె మండలం బుర్కచర్ల గ్రామానికి చెందిన ఇరుగు ఆనంద్, జ్యోతిల కుమార్తె అస్మిత (15) శనివారం హైదరాబాద్‌లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. వైష్ణవి ఆత్మహత్య అనంతరం విద్యార్థినులు భయపడకుండా ఉంటానికి పాఠశాలకు నాలుగు రోజులు సెలవులు ప్రకటించారు. దీంతో అస్మిత సెలవుల్లో హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ అక్కడే జీవనం సాగిస్తున్న తల్లి వద్దకు వెళ్లింది. శనివారంతో సెలవులు అయిపోతున్నందున తిరిగి పాఠశా లకు వెళ్లాల్సి ఉంటుందని చెప్పి.. తల్లి తన పనులకు వెళ్లింది. ఆమె తిరిగి వచ్చేసరికి అస్మిత ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకుందని బంధువులు తెలిపారు. పాఠశాలకు తిరిగి వెళ్లాల్సిన రోజే అస్మిత ఆత్మహత్య - మిగతా 2వ పేజీలో

డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు

అంగన్‌వాడీల పెండింగ్ వేతనాలు చెల్లిస్తాం

ఐటీడీఏకు పూర్వ వైభవం తీసుకొస్తా

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

భద్రాచలం అర్బన్: డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు అందించి సంఘాలు బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క భరోసా ఇచ్చారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ఎంతోకాలంగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరలోనే విడుదల చేస్తామని ఆయన హామీనిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో పలు సమస్యలతో సహజీవనం సాగిస్తున్న గిరిజనులకు అన్ని విధాలా లబ్ధి చేకూర్చేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశిం చారు. 19 నెలల సుదీర్ఘ విరామం తర్వాత ఆదివారం జరిగిన భద్రాచ లం ఐటీడీఏ పాలకమండలి సమావేశంలో భట్టివిక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ హయాంలో ఐటీడీఏ పూర్తిగా నిర్వీర్యం అయిం దని, దీనికి పూర్వ వైభవం తెచ్చేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. 2004 - 2014 సంవత్సరాల మధ్య ఐటీడీఏకు కేటాయించిన బడ్జెట్, చేసిన ఖర్చు వివరాల నివేదికను వచ్చే సమావేశం నాటికి అందజేయాలన్నారు. ఐటీడీఏ పరిధిలోని పలువురు విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేస్తున్నారని, ఇందుకు గల కారణాలను విశ్లేషించి, వారు పాఠశాలలకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. యువతకు స్వయం ఉపాధి ద్వారా సాయం అందించే అంశాన్ని పరిశీలించాలన్నారు. పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనులకు 2005లోనే నాటి వైఎస్సార్ ప్రభుత్వం మూడున్నర లక్షల ఎకరాలకు పట్టాలు పంపిణీ చేసిందని భట్టి విక్రమార్క గుర్తు చేశారు.

పక్క రాష్ట్రంలో గత సర్కారు ఇదే శాఖలో స్కామ్ చేసింది

విద్యార్థులకు అందిస్తున్న సహకారంపై స్కిల్ డెవలప్‌మెంట్ అధికారు లతో మాట్లాడిన భట్టి.. పక్క రాష్ట్రంలో గత ప్రభుత్వం - 2వ పేజీలో

అక్రమ మైనింగ్‌పై సర్కారు నజర్!

- రాయల్టీ, సీనరేజ్ ఎగవేతదారులపై చర్యలు
- ప్రత్యేకంగా యాప్.. జీపీఎస్ ట్రాకింగ్
- రిజిస్టర్ చేసుకున్న వాహనాలకే రవాణా అనుమతి

హైదరాబాద్: రాష్ట్రంలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ మైనింగ్ దందాను అరికట్టేందుకు రంగం సిద్ధమైంది. లీజు తీసుకున్నది ఒక చోటయితే ఆ చుట్టుపక్కలా తవ్వకాలు సాగిస్తుండటం.. తవ్వితీసిన ఖనిజానికి రాయల్టీ, సీనరేజ్ కట్టకుండా అమ్మేసుకుని సొమ్ము చేసుకుంటుండటం వంటి అక్రమాలు ఏళ్ల తరబడి సాగుతున్నాయి. ఖ'నిజాలను' దాచేసి సాగుతున్న ఈ దందాపై సర్కారు దృష్టి పెట్టింది. ప్రభుత్వ ఖజానాకు వాటిల్లుతున్న నష్టాన్ని గుర్తించి కఠినంగా వ్యవహ రించాలని ఆదేశించింది. దీంతో మైనింగ్ అధికారులు గతం లో ఎన్నడూలేని విధంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. లీజు ప్రాంతాల్లో జరిగిన మైనింగ్‌ను, ఖనిజాల్ని రవాణాచేస్తున్న వాహనాలను విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. దీంతో పలు అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ఫిబ్రవరి తొలి 15 రోజు ల్లోనే సగటున రోజుకు 60 చొప్పున కేసులు నమోద య్యాయి.లీజుదారులు తవ్వితీసిన ఖనిజానికి మేజర్ మినరల్ అయితే రాయల్టీ రూపంలో, మైనర్ మినరల్ అయితే సీనరేజ్ పేరుతో ప్రభుత్వానికి కొంత మొత్తం చెల్లించి వేబిల్లులు తీసు కోవాలి. అయితే పలువురు లీజుదారులు రాయల్టీ, సీనరేజ్ ఎగవేతకు పాల్పడుతూ ఖనిజాన్ని తీసి అమ్మేసుకుంటున్నారు. అనేక గనుల నుంచి వేబిల్లులు లేకుండానే తరలిస్తున్నట్లు తాజా తనిఖీల్లో బయటపడటంతో.. అధికారులు కేసులు నమోదు చేస్తున్నారు. మరికొన్నిచోట్ల తాము అనుమతి పొందిన లీజుస్థలాన్ని దాటేసి పక్కనున్న ప్రభుత్వభూముల్లో అక్రమంగా కంకర, గ్రానైట్, క్వార్జ్, ఇసుక వంటివాటిని తవ్వుతున్నారు. అనుమతి తీసుకున్నా పరిమితికి మించి తవ్వి తీస్తున్నారు. కొన్నిచోట్ల లీజు గడువు దాటినా యథేచ్ఛగా తవ్వకాలు సాగుతున్నాయి. అక్రమాలకు పాల్పడేవారు ప్రైవేటు నిర్మాణాలకు వాటిని సరఫరా చేస్తున్నారు. ఫిబ్రవరి ప్రారంభం నుంచి అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు. మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో అక్రమ మైనింగ్ తీవ్రత అధికంగా ఉన్నట్లు గనులశాఖ గుర్తించింది. ముఖ్యంగా ఈ జిల్లాల్లోని స్టోన్ క్వారీల నుంచి కంకర - మిగతా 2వ పేజీలో

పసుపు బోర్డు ఊసేదీ?

- కేంద్రం ప్రకటించి నాలుగు నెలలైనా చర్యలు లేవు
- ప్రోత్సాహం లేక తగ్గుతోన్న సాగు
- వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్రానికి ప్రభుత్వ ప్రతిపాదనలు

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నిక లకు ముందు ప్రకటించిన జాతీయ పసుపు బోర్డును వెంటనే తెలంగాణలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. బోర్డు ఏర్పాటు కోసం ఆదివారం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. పసుపు బోర్డు కోసం రాష్ట్ర రైతులు దీర్ఘకాలికంగా ఎదురుచూస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో ఆ పంట సాగుపై తీవ్ర ప్రభావం పడుతోందని వెల్లడించింది. పసుపు బోర్డు ఏర్పా టు కోసం ఆది నుంచి రాష్ట్ర ప్రభుత్వం, రైతులు, సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి. గత పార్లమెం ట్ ఎన్నికల్లో పసుపు రైతులు పెద్దఎత్తున నిజా మాబాద్ ఎంపీ స్థానానికి నామినేషన్లు వేసి తమ నిరసన తెలిపారు. ఆ తర్వాత రైతుల ధర్నాలు, రాస్తారోకోలు కొనసాగాయి. గత సెప్టెంబరులో రాష్ట్ర పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఆ తర్వాత కేంద్ర మంత్రిమండలి దీనిపై నిర్ణయం తీసుకుంది. గత అక్టోబరు 4న కేంద్రప్రభుత్వం గెజిట్ జారీ చేసినా పసుపు బోర్డు ఏర్పాటుపై స్పష్టత ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి - 2లో

ఆ టైటిల్ ఏంటి.. ట్రైలర్‌లో సీన్లేంటి?

'గాంజా శంకర్'పై టీఎస్ నాబ్ నజర్!

హీరో, దర్శకుడు, నిర్మాతకు నోటీసులు

హైదరాబాద్: సాయి ధరమ్‌తేజ్ కథానాయకుడిగా రూపొందించిన 'గాంజా శంకర్'ను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ సినిమా టైటిల్ మార్చాలని, చిత్రంలోని సన్నివేశాల్లో సైతం గంజాయి పండించడం, విక్రయించడం, వినియోగించడాలను ప్రోత్సహించేవిగా లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ మేరకు టీఎస్ నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య శనివారం హీరో సాయి ధరమ్‌తేజ్, నిర్మాత ఎస్.నాగవంశీ, దర్శకుడు సంపత్ నందిలకు తెలంగాణ స్టేట్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారులు నోటీసులు జారీ చేశారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనక్షేత్రం
హైదరాబాద్
సోమవారం, ఫిబ్రవరి 19, 2024

విద్యార్థినుల ఆత్మహత్యల కలకలం!

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అస్మిత, వైష్ణవి రూమ్‌మేట్స్?

గురుకుల పాఠశాల విద్యార్థినుల వరుస ఆత్మహత్యలు ఇటు తల్లిదండ్రులు, అటు విద్యార్థినులను తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న వైష్ణవి రూమ్‌లోనే అస్మిత కూడా ఉండేదని తెలిసింది. ఒకే రూమ్‌లో ఉండటంతో వైష్ణవి మరణాన్ని జీర్ణించుకోలేక అస్మిత కూడా బలవన్మరణానికి పాల్పడినట్లు చెపుతున్నారు. వారం వ్యవధిలోనే ఇద్దరు బాలికలు ఆత్మహత్యలకు పాల్పడటం వారి కుటుంబాలు, తోటి విద్యార్థినుల్లో విషాదాన్ని నింపింది. అస్మిత మృతదేహాన్ని హైదరాబాద్ నుంచి స్వగ్రామం బుర్కచర్ల తీసుకువచ్చి ఆదివారం అంత్యక్రియలు పూర్తి చేశారు.

ఇమాంపేట గురుకుల పాఠశాల తనిఖీ

ఇమాంపేట వద్ద గల ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను ఆదివారం సాయంత్రం సోషల్ వెల్ఫేర్ గు రుకుల కార్యదర్శి సీతాలక్ష్మి తనిఖీ చేశారు. తరగతి గదులు, భోజనశాల, బాలికల విశ్రాంతి గదులను పరిశీలించారు. పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్ద రు బాలికల ఆత్మహత్యల నేపథ్యంలో విద్యార్థినుల్లో మానసిక ధైర్యాన్ని పెంపొందించాలని, పిల్లలతో మమేకమై వారిని ఆటపాటలతో ఆనందింపజేయా లని సూచించారు. గురుకులాల్లో మంచి వాతావరణం ఉండేలా చూసుకోవాలని చెప్పారు. పిల్లల్లో మానసిక ధైర్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం సైకియాట్రిస్టులతో కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. ఆమె వెంట గురుకుల జాయింట్ సెక్రటరీ అనంతలక్ష్మి, నల్లగొండ రీజనల్ కోఆర్డినేటర్ ప్రశాంతి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అరుణకుమారి ఉన్నారు.

ఉన్నతాధికారుల ఆరా..: ఇమాంపేట ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో అసలు ఏం జరుగుతోంది? విద్యార్థినులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడటానికి గల కారణాలు ఏమి టి? తదితర అంశాలపై జిల్లా ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. సోమవారం గురుకుల పాఠశాలకు కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు వెళ్లి విచారణ జరపనున్నట్లు సమాచారం. ఈ తరహా ఘటనల వల్ల పాఠశాలలో విద్యనభ్యసించే ఇతర విద్యార్థినుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని తల్లిదం డ్రులు వాపోతున్నారు. విద్యార్థినుల ఆత్మహత్యలపై పోలీసు దర్యాప్తు కొనసాగుతోంది.

అక్రమ మైనింగ్‌పై సర్కారు నజర్!

(మొదటి పేజీ తరువాయి)

తీసి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భవన నిర్మాణాలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లోనూ అక్రమాలు బయటపడుతున్నాయి.

అరికట్టేందుకు చర్యలు.: టెక్నాలజీ ద్వారా అక్రమాలను అరికట్టేందుకు గనుల శాఖ సిద్ధమవుతోంది. తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ (టీఎస్ఎండీసీ)లో రిజిస్టర్ చేసుకున్న లారీలకే ఇసుకరీచ్‌ల నుంచి ఇసుకను తీసుకెళ్లడానికి అనుమతిస్తున్నారు. లీజు ప్రాంతాలు, క్వారీల నుంచి ఖనిజాల్ని తీసుకెళ్లే ప్రతి వాహనాన్ని గనులశాఖలో రిజిస్టర్ చేసుకునే నిబంధనను తీసుకురానున్నారు. ఖనిజాల్ని రవాణాచేసే వాహనాలకు జీపీఎస్ పరికరం అమర్చుకోవడాన్ని తప్పనిసరి చేయాలని గనులశాఖ నిర్ణయించింది. ప్రత్యేక యాప్‌నూ తీసుకురానున్నట్లు తెలిసింది. మైనింగ్ లీజు ప్రాంతాన్ని అక్షాంశాలు, రేఖాంశాలతో పక్కాగా గుర్తించేలా జియో కోఆర్డినేట్ చేస్తున్నట్లు ఓ అధికారి తెలిపారు. గని నుంచి ఖనిజాన్ని తీసుకెళ్లే వాహనాల్ని గమ్యస్థానం చేరేవరకు ట్రాకింగ్ చేయబోతున్నట్లు వివరించారు.

ఫిబ్రవరి తొలి 15 రోజుల్లో విజిలెన్స్ కేసులు: నమోదు చేసినవి: 907, వసూలైన అపరాధరుసుం: రూ.1.09 కోట్లు, సీజ్ చేసిన వాహనాలు: 61

తెలంగాణ అంతటికీ వర్తించేలా మాస్టర్ ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేస్తే నగరాన్ని కాలుష్యం కబళించే ప్రమాదం ఉంది. ఎల్బీనగర్‌లో గతంలో సిరీస్ కంపెనీ ఉన్నప్పుడు చుట్టుపక్కల భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. ఈ విషయంలో ప్రభుత్వానికి స్పష్టత ఉంది. స్పష్టత లేని అంశాలపై అనుభవజ్ఞుల సూచనలు తీసుకునేందుకు భేషజాలు లేవు. మా అంతటా మేమే అపర మేధావుల మనుకుని నిర్ణయాలు తీసుకుంటే మేడిగడ్డలా అవుతుంది. ప్రజా ప్రయోజనం కోసం మెట్రోను నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి ప్రతిపాదించాం. మరిన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించాం. రియల్ ఎస్టేట్ రంగంపై నాకు పూర్తి అవగాహన ఉంది. స్థిరాస్తి రంగానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయి. పరిపాలన వ్యవహారాలు అర్థం చేసుకోవడానికి కొంత సమయం కావాలి. రెండు రోజులు ఆలస్యమైనా.. దీర్ఘకాలానికి ఏది మంచిదో అవే నిర్ణయాలు తీసుకుంటాం. ప్రాంతీయ వలయ రహదారిపై అపోహలు వద్దు. దాన్ని పూర్తి చేస్తాం. ఇప్పటికే 50 శాతం భూసేకరణ పూర్తయింది.

చిరునామా దొరికింది..

అగ్నిమాపక శాఖ ప్రధాన కార్యాలయం నిర్మాణంతో ఆ శాఖకు ఎట్టకేలకు ఒక చిరునామా దొరికింది. శాఖలో వెయ్యి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని తొందరలోనే భర్తీ చేస్తాం. పోలీసు శాఖతో సమానంగా అగ్నిమాపక సిబ్బందికి వసతులు కల్పిస్తాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవన నిర్మాణానికి సహకరించిన క్రెడాయ్‌ను అభినందించారు. భవన నిర్మాణానికి రూ.17 కోట్ల నిధులిచ్చిన క్రెడాయ్ సభ్యులను రాష్ట్ర విపత్తుల స్పందన విభాగం డీజీ నాగిరెడ్డి మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, హోంశాఖ కార్యదర్శి జితేందర్, శాంతిభద్రతల డీజీ సంజయ్ జైన్, క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు వి.రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు సీఎంల అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని.. ఒకప్పటి మతకల్లోలాల పరిస్థితుల నుంచి బయటికి తీసుకొచ్చి శాంతిభద్రతల సమస్యను పరిష్కరించుకుంటూ.. పెట్టుబడులను ఆహ్వానిస్తూ అనాటి ప్రభుత్వాలు ఒక విధానం నెలకొల్పాయి. అందువల్లే ఈరోజు ప్రపంచంతో హైదరాబాద్ పోటీపడుతోంది. సీఎంలుగా పనిచేసిన చంద్రబాబు, రాజశేఖరరెడ్డి, కేసీఆర్‌ల రాజకీయం, ఆలోచన విధానం ఎలా ఉన్నా.. హైదరాబాద్ అభివృద్ధి విషయంలో అంతకుముందు ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను కొనసాగించారు. ఈ సంప్రదాయం ఇకముందూ కొనసాగుతుంది. ఆ ముగ్గురు ముఖ్యమంత్రుల అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని మరింత వేగంగా అభివృద్ధి పథం వైపు నడిపించడానికి కృషి చేస్తాను.

'ధూపదీప నైవేద్యం' ఎలా?

గౌరవ భృతి అందక అర్చకుల ఇబ్బందులు..
దేవాలయాల్లోనిత్య పూజలకూ తప్పని కష్టాలు
రేపు చలో సచివాలయానికి అర్చకుల పిలుపు

హైదరాబాద్: గౌరవ భృతి అందని కారణంగా దేవుళ్లకు నైవేద్యం, పేద అర్చకుల పూట గడవటం కష్టంగా మారింది. కొత్త ప్రభుత్వం వచ్చాక గౌరవ భృతి బకాయిల కోసం వేడుకుంటున్నా ఫలితం లేదు. దీంతో అర్చకులు నిరసనకు సిద్ధమయ్యారు. మంగళ"వారం చలో సచివాలయం కార్యక్రమం నిర్వహించడం ద్వారా తమ దీనావస్థను ప్రభుత్వం దృష్టికి తీసుకురా వాలని నిర్ణయించారు.

ఇదీ సంగతి: ఆదాయం అంతగా లేక ఆలనాపాలన కష్టంగా మారిన దేవాలయాల్లో నిత్య పూజలకు ఉమ్మడి ఏపీలో డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 'ధూప దీపనైవేద్య పథకం'ప్రారంభించింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత దాని పరిధిలో దేవాలయాల సంఖ్యతోపాటు గౌరవ భృతి మొత్తం కూడా పెంచారు. రాష్ట్ర వ్యాప్తంగా 6000 దేవాలయాలు ప్రస్తుతం దీని పరిధిలో ఉన్నాయి. తొలుత 3500 దేవాలయాలకు మాత్రమే ఉండగా, గతేడాది గోపనపల్లిలో బ్రాహ్మణ సంక్షేమ భవన ప్రారంభోత్సవం సందర్భంగా మరో 2500 దేవాలయాలను ఇందులో చేర్చనున్నట్టు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ఆమేరకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేళ వాటిని ధూపదీప నైవేద్య పథకంలో చేరుస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గౌరవ భృతి రూ.6500 ఉండగా, దానిని కూడా రూ.10 వేలకు పెంచుతున్నట్టు కేసీఆర్ అప్పుడు ప్రకటించారు. కొద్దిరోజులకు ఆమేరకు కూడా ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో గౌరవ భృతి రూ.10 వేలకు పెరిగింది. అప్పటి వరకు రూ.6500 చెల్లిస్తున్న ఆలయాలకు కూడా వర్తింపజేశారు. కొన్ని నెలలు పాత దేవాలయాలకు ఆ మొత్తం చెల్లించారు. కానీ, కొత్తగా చేరిన దేవాలయాలకు మాత్రం ఇప్పటి వరకు వాటి చెల్లింపులు మొదలు కాలేదు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున తర్వాత ఇస్తారులే అనుకుంటూ అర్చకులు కాలం గడిపారు. కొత్త ప్రభుత్వం కొలువు దీరటంతో బకాయిలు సహా వాటి చెల్లింపు ఉంటుందని ఆశపడ్డారు. కానీ, వారి గోడు పట్టించుకునేవారే కరువయ్యారు. పాత దేవాలయాలకు సంబంధించి నవంబరు నుంచి బకాయిలు పేరుకుపోగా, కొత్తగా చేరిన దేవాలయాలకు ఇప్పటి వరకు అసలే చెల్లించలేదు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి విన్నవించినట్టు అర్చకులు చెబుతున్నారు. దేవాదాయశాఖ కమిషనర్‌ను కలిసి అభ్యర్థించామని పేర్కొంటున్నారు. కానీ, ఆర్థిక శాఖ అధికారులు డబ్బులు విడుదల చేయటం లేదన్న సమాధానం దేవాదాయ శాఖ అధికారుల నుంచి వస్తోందన్నారు. దీంతో విషయాన్ని స్వయంగా సీఎం దృష్టికి తెస్తేనన్నా ఫలితముంటుందన్న ఉద్దేశంతో చలో సచివాలయం కార్యక్రమానికి నిర్ణయించినట్టు పేర్కొంటున్నారు.

పసుపు బోర్డు ఊసేదీ?

(మొదటి పేజీ తరువాయి)

తేవాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. ఇటీవల వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పసుపు బోర్డుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. బోర్డు ఏర్పాటు గురించి ఏమాత్రం సమాచారం లేదని రాష్ట్ర అధికారులు తెలిపారు. పసుపు బోర్డు తెలంగాణలోనే ఏర్పాటు చేసేందుకు వీలుగా ప్రతిపాదనలు సిద్ధంచేసి పంపాలని మంత్రి ఆదేశించారు. దీనికి అనుగుణంగా వ్యవసాయశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

తగ్గుతున్న సాగు...: పసుపుబోర్డు ఏర్పాటుకాకపోవడం వల్ల ఆ పంట సాగు తగ్గుతోందని కేంద్రానికి వ్యవసాయ శాఖ అధికారులు నివేదించారు. పసుపు ధరల స్థిరీకరణకు, సాగు విస్తీర్ణం పెంచడానికి, అనుబంధ విలువ ఆధారిత ఉత్పత్తులను తయారుచేసి ఎగుమతి అవకాశాలు పెంచడానికి జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు.

కేంద్రం వెంటనే స్పందించాలి: కేంద్రం ఇచ్చిన మాటకు కట్టుబడి పసుపు బోర్డును తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు వెంటనే ఉత్తర్వులివ్వాలి.

డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే శాఖలో స్కామ్ చేసిందని, దాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 32 మండలాల పరిధిలో విస్తరించి ఉన్న ఐటీడీఏను విభజిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. భద్రాద్రి ఏజెన్సీ బాధ్యత తనదేనన్నారు. భద్రాచలంలో నిర్మాణంలో ఉన్న రెండో బ్రిడ్జిని త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన వెల్లడించారు.

పేపర్ లీక్‌లు ఉండొద్దు

అధికారులకు సర్కార్ ఆదేశం..
పారపాట్లు లేకుండా నిర్వహించాలని స్పష్టీకరణ
ముందస్తు చర్యలపై ఇంటర్ బోర్డ్ దృష్టి
సమీక్షల్లో టెన్త్ పరీక్షల విభాగం..
ఆరోపణలున్న అధికారులకు నో వర్క్
ప్రశ్నపత్రం నుంచి మూల్యాంకనం వరకూ పటిష్ట ఏర్పాట్లు

హైదరాబాద్: ఈ నెల 28 నుంచి ఇంటర్మీడియెట్ థియరీ పరీక్షలు మొదలుకానున్నాయి. 9 లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరవుతున్నారు. వచ్చే నెల 18న ప్రారంభంకానున్న పదవ తరగతి పరీక్షలకు దాదాపు 5 లక్షల మంది హాజరుకానున్నారు. ఈ రెండు పరీక్షలను ప్రభుత్వం కీలకంగా భావిస్తోంది. ఉన్నతాధికారులు ఇప్పటికే పలు దఫాలుగా పరీక్షల నిర్వహణపై సమీక్షలు చేశారు. ముఖ్యమంత్రి కూడా పరీక్షల తీరుపై స్పష్టమైన ఆదేశాలిచ్చారు. గతం కన్నా భిన్నంగా పరీక్షల నిర్వహణ ఉండాలని చెప్పారు. ఎక్కడా పేపర్ లీక్‌లు ఉండొద్దని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో అధికారుల్లో టెన్షన్ కన్పిస్తోంది. ప్రతీ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుంటున్నారు. ప్రశ్నపత్రాల రూపకల్పన మొదలుకొని, వాటిని చేరవేయడం, పరీక్షల తర్వాత సమాధాన పత్రాలను మూల్యాంకన కేంద్రాలకు తరలించడం, మూల్యాంకన నిర్వహించడం, ఫలితాల క్రోడీకరణ, వెల్లడి వరకూ సిబ్బందిని మరింత అప్రమత్తం చేశారు. గతంలో ఫిర్యాదులు లేని వారినే విధుల్లోకి తీసుకునేందుకు ప్రాధాన్యమి చ్చినట్టు అధికారులు చెబుతున్నారు.

ఆ భయం తొలగేనా?: కొన్నేళ్లుగా ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణ అధికారులకు సవాల్‌గా మారుతోంది. హాల్‌టికెట్లు మొదలుకొని, ఫలితాల వరకూ ఏదో ఒక పొరపాటు జరుగుతూనే ఉంది. ప్రశ్నపత్రాల్లో తప్పులు సర్వసాధారణం అవుతున్నాయి. మూల్యాంకన, ఫలితాల వెల్లడిలో జరిగిన కొన్ని పొరపాట్ల కారణంగా 2019లో ఇంటర్ బోర్డ్ వ్యవహారం వివాదాస్పదమైంది. ఆ సమయంలో 27 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడినా ఇంటర్ బోర్డ్ పెద్దగా దిద్దుబాటు చర్యలు చేపట్టలేదనే విమర్శలున్నాయి. ఆ తర్వాత కూడా ఎక్కడో ఒకచోట ప్రశ్నపత్రాల్లో తప్పులు రావడం సమస్యలు తె చ్చిపెట్టింది. ఈసారి ఇలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా బోర్డ్ ముందే అప్రమత్తమైంది. నిపుణులతో ప్రశ్నపత్రాలను రూపొందించారు. గతంలో ఎలాంటి వివాదాలు లేని వారినే ఎంపిక చేసుకున్నారు. అధికారులు ముందే ఈ వివరాలను తెప్పించుకుని మరీ పరిశీలించారు. టెన్త్ పరీక్షలు గత ఏడాది వివాదాలకు దారి తీశాయి. పేపర్ లీకేజీ రాజకీయంగా ప్రకంపనలు సృష్టించింది. సమస్యాత్మక కేంద్రాల్లో ఈసారి ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్టు, ప్రైవేటు స్కూళ్లతో సంబంధాలున్న ఉపాధ్యాయులను విధులకు దూరంగా ఉంచుతున్నట్టు అధికారులు చెబుతున్నారు.

హాల్‌టికెట్ల ఆలస్యంపై దృష్టి: టెన్త్, ఇంటర్ పరీక్షల హాల్‌టికెట్ల ఆలస్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వం భావించింది. దీనికోసం ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించనుంది. ఫీజులు చెల్లించని విద్యార్థులపై ప్రైవేటు స్కూల్, కాలేజీలు పరీక్షల సమయంలో తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నాయి. డౌన్‌లోడ్ చేసుకునే హాల్‌టికెట్లపై కాలేజీ ప్రిన్సిపల్, స్కూల్ హెచ్ఎం సంతకాలు అవసరమన్న ఆందో ళన కల్గిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇలాంటి ఇబ్బందు లు రాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముందుగానే హాల్‌టికెట్ల పంపిణీ చేపట్టాలని నిర్ణయించారు.

పరీక్షలు సక్రమంగా నిర్వహించాలి

టెన్త్, ఇంటర్ పరీక్షల విషయంలోతప్పిదాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలుతీసుకోవాలి. పరీక్షల సమయంలో విద్యార్థులను ప్రైవేటు కాలేజీలు, స్కూళ్లు వేధించకుండా చూడాలి. పేపర్ లీకేజి వంటి ఘటనలు జరగకుండా చూడాలి.

– చింతకాయల ఝాన్సీ (ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి)

విలీనం లేదు..

వేతన సవరణ 'ఊసే లేదు'!

- ఆర్టీసీ పెండింగ్ అంశాలపై దృష్టిపెట్టని ప్రభుత్వం.. బడ్జెట్‌లోనూ ప్రస్తావించలేదు
- కొత్త బస్సుల ప్రారంభ వేడుకలోనూ సీఎం ఆ సంగతి మాట్లాడలేదు
- ఉద్యోగుల్లో తీవ్ర నిరాశ.. కార్మిక సంఘాల్లో ఆగ్రహం

హైదరాబాద్: 'ఇటు ప్రభుత్వంలో ఉద్యోగుల విలీనంపై స్పష్టత లేదు.. అటు బకాయి ఉన్న రెండు వేతన సవరణల జాడ లేదు'ఆర్టీసీకి సంబంధించి ఈ కీలక అంశాలకు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా చోటు దక్కకపో వడం చర్చనీయాంశమైంది. బడ్జెట్‌లో ప్రతిపా దించటం ద్వారా శుభవార్త అందుతుందని ఎదురు చూసిన ఆర్టీసీ ఉద్యోగులకు నిరాశే మిగిలింది. బడ్జెట్ ప్రవేశపెట్టిన వెంటనే నెక్లెస్ రోడ్డు సమీపంలో వంద ఆర్టీసీ కొత్త బస్సులను స్వయంగా ప్రారంభించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి రావడంతో ఆ కార్యక్రమంపై కూడా ఆర్టీసీ ఉద్యోగులు ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈ సందర్భంగా కూడా కేవలం 2013 వేతన సవరణకు సంబంధించి బకాయి ఉన్న బాండ్ల మొత్తం విడుదల ప్రకటన తప్ప ప్రధాన అంశా లను కనీసం మాట వరసకు కూడా ప్రస్తావించ కపోవటంతో ఆర్టీసీ ఉద్యోగులు తీవ్ర అసంతృ ప్తికి గురయ్యారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు దాటినా ఆర్టీసీ పెండింగు అంశాలపై ఎలాంటి నిర్ణయం వెలువడకపోవటంతో.. అసలు తమ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ పంథా ఏంటో అర్థం కాక అయోమయంలో పడిపోయారు.

'మహాలక్ష్మి' పథకాన్ని సక్సెస్ చేసినా.. పట్టించుకోరా? : ప్రభుత్వం కొలువు దీరిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వెసులుబాటును ఆర్టీసీ ఆరంభించింది. గత డిసెంబరు 9న ఒక్క కొత్త బస్సు లేకుండా, ఉన్న సిబ్బందితోనే ఈ పథకాన్ని ప్రారంభించారు. అంతకు ముందు సగటున రోజుకి 28 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేవారు. ఈ పథకం మొదలయ్యాక అది 45 లక్షలకు చేరింది. కొన్ని ప్రత్యేక రోజుల్లో ఆ సంఖ్య 52 లక్షలకు చేరినట్టు అధికారులు చెబుతున్నారు. 30 శాతం డొక్కుగా ఉన్న బస్సుల్లో ఓవర్‌లోడ్ వల్ల ఎక్కడ ఎప్పుడు ఏ బస్సు అదుపు తప్పుతుందోనని ఆర్టీసీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. కానీ, నిత్యం అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, సిబ్బందికి జాగ్రత్తలు సూచిస్తుండటంతో ఎక్కడా ప్రమాదాలు చోటుచేసుకోకుండా పథకాన్ని అమలు చేస్తూ వస్తున్నారు. బస్సులు కిక్కిరిసి ఘర్షణలు జరుగుతున్న పరిస్థితి ఉన్నా ఎలాగోలా నెట్టుకొస్తున్నారు. ఒక్క కొత్త బస్సు కూడా సమకూర్చకుండానే తమతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించినా తాము విజయవంతంగా అమలు చేస్తున్నామని, కానీ తమకు అందాల్సిన ఆర్థిక లబ్ధి విషయంలో ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించటం ఏంటని కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

గత బీఆర్ఎస్ సర్కారు జీఓ ఇచ్చినా..: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ ఉత్తర్వు జారీ చేసింది. కానీ, విధివిధానాలకు కమిటీ ఏర్పాటు చేసి చేతులు దులుపుకొంది. విధివిధానాలు ఖరారయ్యేలోపే ఎన్నికల కోడ్ రావటంతో ఆ విషయం మరుగున పడింది. విధివిధానాలు వచ్చేలోపు తమ జీతాలను ట్రెజరీ ద్వారా చెల్లించేలా ఆదేశించాలని ఆర్టీసీ ఉద్యోగులు కోరినా అది నెరవేరలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో వెంటనే ఆ ప్రక్రియ కొనసాగుతుందని ఆర్టీసీ ఉద్యోగులు ఆశించారు. కానీ, రెండు నెలలైనా దాని జాడలేదు. అన్నీ వదిలేసి తక్కువ మొత్తం విడుదల చేసి 2017, 2021 సంవత్సరాల్లో వేతన సవరణలు జరగాల్సి ఉంది. కానీ అవి నాటి నుంచి పెండింగులోనే ఉన్నాయి. ఇక 2013లో జరిగిన వేతన సవరణకు సంబంధించి బాండ్ల రూపంలో చెల్లించాల్సిన రూ.281 కోట్ల మొత్తం కూడా పెండింగ్‌లోనే ఉంటూ వచ్చింది. ఇవి కాకుండా, ఆర్టీసీ ఉద్యోగులకు ఎంతో ఉపయోగపడే ఆర్టీసీ సహకార పరపతి సంఘం (సీసీఎస్)కు సంబంధించి దాదాపు రూ.1100 కోట్లు, పీఎఫ్‌కు సంబంధించి రూ.1400 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. వీటన్నింటినీ పెండింగులో ఉంచి కేవలం తక్కువ మొత్తం ఉన్న బాండ్ల నిధులను మాత్రమే విడుదల చేస్తున్నట్టు కొత్త ప్రభుత్వం ప్రకటించింది.

ఈ ప్రభుత్వం కూడా అంతేనా?: శాసనసభ ఎన్నికలకు ముందు, ప్రధాన కార్మిక సంఘాల నేతలు.. వారివారి సొంత సంఘాలు వదిలేసి కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలిపారు. బడ్జెట్ ముందు వరకు కూడా కాంగ్రెస్ పార్టీ తీరును ప్రశంసిస్తూ పోస్టులు వైరల్ చేశారు. కానీ, బడ్జెట్ తర్వాత ఒక్కసారిగా వారిపై కార్మికుల నుంచి ఒత్తిడి పెరగటంతో తాజాగా కార్మిక నేతలు ప్రభుత్వ తీరును తప్పుపడుతూ ప్రకటనలు చేస్తున్నారు. ప్రభుత్వం తీరు కంటితుడుపు చర్యగా కూడా లేదని, కార్మికుల ఓపిక నశించక ముందే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని అశ్వత్థామరెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ తీరు నిరుత్సాహానికి గురిచేసిందని, అప్రజాస్వామిక, నియంత పాలనను ప్రభుత్వం కూడా కొనసాగించనుందా అంటూ రాజిరెడ్డి ప్రశ్నించారు.

తెలంగాణ మున్నూరు కాపుల జర్నలిస్టు ఫోరం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

మున్నూరు కాపు జర్నలిస్టులు సంఘటితంతో ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు

హైదరాబాద్ : ఫిబ్రవరి 18(వాయిస్ టుడే) తెలంగాణ మున్నూరుకాపుల జర్నలిస్టు ఫోరం నూతన సంవత్సరం క్యాలెండర్, మూన్నూరుకాపు యూత్ ఫోర్స్ స్టిక్కర్ల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లోలో ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా క్యాలెండర్, స్టిక్కర్లను ప్రముఖ మెజీషియన్ సామల వేణు, మూన్నూరుకాపు సంఘం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, సీనియర్ జర్నలిస్టులు తులైల శ్రీనివాస్, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్తో కలిసి ఆవిష్కరించారు. సామల వేణు మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. వృత్తి ధర్మంలో ప్రజా సమస్యలను భుజాన వేసుకొని సొంత కుటుంబాలను సైతం మరిచిపోతారన్నారు. ప్రభుత్వం అండగా ఉంటే మరింత మెరుగైన సమాజ నిర్మాణానికి పాటుపడుతారన్నారు. మూన్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్రంలోని జర్నలిస్టుల పక్షాన నిలబడి వారి సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో 5వేల మంది సభ్యత్వం ఉండడం సంతోషకరమని, అదే తరుణంలో పేద, మధ్యతరగతి జర్నలిస్టులకు సైతం అండగా నిలబడాలన్నారు. కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ కేవలం నలుగురైదుగురు సభ్యులతో ప్రారంభమైన జర్నలిస్టు ఫోరం 5వేల సభ్యత్వాలకు విస్తరించిందన్నారు. నేడు 33 జిల్లాల్లో కమిటీలు చురుకుగా పనిచేస్తున్నాయని, ఫోరానికి అనుబంధంగా యూత్ ఫోర్స్ ప్రారంభించాయని, మున్నూరు కాపు యువత ఎంతో ఉత్సాహంగా భాగస్వాములవుతున్నారన్నారు. రానున్న రోజుల్లో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్ తరగతులు ఏర్పాట చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీఎంకేజేఎఫ్ హైదరాబాద్, నల్గొండ, కరీంనగర్, సూర్యపేట జిల్లాల అధ్యక్షులు పగడాల అరుణ్ కుమార్, తుడి జనార్ధన్, వేల్పుల శ్రీనివాస్, వీరాంజనేయులు, మున్నూరుకాపు (కాపు) విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు మేనేజింగ్ ట్రస్టీ ఆకుల వి. పాండురంగారావు, ట్రస్టీలు మందసూర్యప్రకాశ్, నిమ్మశంకర్, చంద్రశేఖర్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బాలశ్రీనివాస్, సుంకరి రామూర్తి, ఆకుల రవీందర్, ఎడ్ల రంజిత్ పటేల్,విజయ్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ఉపాధ్యక్షులు ఆభూతి శ్రీనివాస్, ఇప్ప రాకేష్ పటేల్,రాజు పటేల్,పంతం వెంకటేష్ పటేల్ , యూత్ ఫోర్స్ నాయకులు తోట సాయిచరణ్, అభిషేక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ సెల్ చైర్మన్గా అహ్మద్ అసాదుద్దీన్ నియామకం

బంజారా హిల్స్ 18 (ఫిబ్రవరి వాయిస్ టుడే) బంజారా హిల్స్: తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ సెల్ విభాగానికి చైర్మన్గా మహమ్మద్ అసాద్ ఉద్దీన్ నియమిస్తూ ఏఐసీసీ ఇన్చార్జ్ మాణిక్యం ఠాగూర్ మరియు సోనియా గాంధీ సమక్షంలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మహమ్మద్ అసాద్ ఉద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాపైన నమ్మకంతో స్పోర్ట్స్ సెల్ విభాగానికి చైర్మన్గా చేసినందుకు ఎప్పుడు రుణపడి ఉంటానని,నన్ను చైర్మన్గా ప్రకటించడం పట్ల కృషి చేసిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లికార్జున కర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డికి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగాఈ సందర్భంగా మొహమ్మద్ అసదుద్దీన్ ను వారి నివాసానికి వెళ్లి సన్మానించిన క జూబ్లీహిల్స్ కాంగ్రెస్ యూత్ లీడర్స్ మహమ్మద్ గౌస్ మనోజ్ మహమ్మద్ ఖదీర్ బాబా హిదాయత్ ఖాన్ ఎజాజ్ బేగ్. అప్రోచ్ హైమత్ చోటు బై. మహమ్మద్ ఇతరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. అభివృద్ధికి కృషి చేస్తా..

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి : ఫిబ్రవరి 18(వాయిస్ టుడే) మియపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఏ నగరలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి, స్థానిక ప్రజలతో కలిసి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రతి బస్తీలో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటామని, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కోటిగా పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు విధాలుగా అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కోర్దినేటర్ రఘునందన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇలియస్ షరీఫ్, వీరేందర్ గౌడ్, నల్ల సంజీవ రెడ్డి, మనెపల్లి సాంబశివరావు, ప్రతాప్ రెడ్డి, నడిమిట్టి కృష్ణ, శంకర్, ప్రభాకర్, తుడుము అనిల్ కుమార్, రాములు, యాదగిరి, రవి కుమార్ గౌడ్, గిరి,అసిఫ్,సుమన్,సురేష్,రాంబాబు,నరేందర్ ముదిరాజ్, బాలు, నవీన్, ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్, సత్యరాజ్, రాఘవేంద్ర, నర్సింహ, నరేష్, హరీష్, మహిళలు ప్రియదర్శిని, అనిత, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ బాయ్ బాయ్ అంటూ వినదాలు చేసిన భారత్ నగర్ నాయకులు

జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే) బోరబండ డివిజన్ భారత్ నగర్ లో నివసిస్తున్న ప్రజలు మరియు టిఆర్ఎస్ నాయకులు గత ఉన్న తెలంగాణ ప్రభుత్వంలో మా యొక్క బస్సులలో అభివృద్ధి మాత్రం ఏమీ జరగలేదని స్థానికంగా ఉన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఏనాడు కూడా మా ఏరియాకి పాదయాత్ర చేయలేదని గతంలో ఉన్న మాజీ డిప్యూటీ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసుద్దీన్ మా సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జాకీర్ ఖాన్ అకటర్ ఖాన్. దశరథ్. ఇస్మాయిల్ జమీల్ సత్తార్ . యూసుఫ్ ..అమిత్ జాఫర్ గని మియా జూనియర్ యూసుఫ్ కాజా జావిద్ ఈ కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ లీడర్ నరసింహ ఇమ్రాన్ మహేష్ ఇతరులు పాల్గొన్నారు

కులగణన తీర్మానం హర్షణీయం.

మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బండి రమేష్, నాయకులు, కార్యకర్తలు

కూకట్పల్లి : ఫిబ్రవరి 18(వాయిస్ టుడే) అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన హామీ మేరకు, రాష్ట్రంలో కులగణన చేపట్టాలని కాంగ్రెస్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరియు బీసీ సంక్షేమశాఖ పొన్నం ప్రభాకర్ సారథ్యంలో అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశ పెట్టి ఏకగ్రీవ తీర్మానం ఆమోదింపజేసిన సందర్భంగా ఆదివారం మూసాపేట్ లోని జనతా నగర్ మున్సిపల్ ఆఫీస్ వద్ద ఓబీసీ సెల్ చైర్మన్ తూము సంతోష్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, గోపాల్ రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘు, చున్ను పాషా, నయీమ్, బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు,రాష్ట్ర మహిళా నాయకురాలు పుష్ప రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్లు సతీష్,కృష్ణ, మహిళా డివిజన్ ప్రెసిడెంట్ రేష్మ , కర్రెమ్మ, స్వరూప,జనరల్ సెక్రటరీలు, యూత్ నాయకులు, బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు, కూకట్పల్లి కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఓబిసి సెల్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముళ్లకత్వ చెరువును పరిశీలించిన బండి రమేష్

కూకట్పల్లి, ఫిబ్రవరి 18(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గంలోని చేరువులు కబ్జాకు గురై అన్యాక్రాంతమవుతున్నాయని, బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో, నాలాలను కబ్జా చేసి స్థిర నివాసలు ఏర్పర్చడంవలన బుగర్భజలాలు అవిరావుతున్నాయని వాటిని కాపాడవలసిన బాధ్యత సంబంధిత అధికారులకు ఉందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. ఆదివారం బాలాజినగర్ డివిజన్ లోని ముళ్లకత్వ చెరువును బండి రమేష్ పరిశీలించారు. అక్కడి చెరువు యొక్క నాలను, బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో మట్టితో పూడ్చి రేకుల షెడ్లు వేసి కబ్జా చేయడం గమనించి, మండల రెవెన్యూ సర్వేయర్ శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆ యొక్క అధికారిని రేపటిలోపు సమగ్రమైన రిపోర్ట్ అందించాలని సూచించారు. కబ్జాల్లో వున్నా ఎలాంటి వారినైనా నిర్దాక్షిణ్యంగా కాలిచేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, తూము సంతోష్, గోపాల్ రెడ్డి చున్ను భాయ్, నయీమ్ మొహమ్మద్, సచిన్, మోసిన్, నరేష్, టీంకు, మహిళా నాయకురాళ్లు, పుష్పా రెడ్డి, కల్పనా, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

మోండా డివిజన్లో బస్తీ చలో అభ్యాన్ కార్యక్రమం

కరపత్రాలు పంపిణీ చేసిన శ్రీగణేష్,కార్పొరేటర్ కొంతందీపిక

కంటోన్మెంట్, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మోండా డివిజన్,199బూత్ సభ్యులతో కలిసి బస్తీ చలో అభ్యాన్ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి కరపత్రలు అందజేసి మోదీ ప్రభుత్వా సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం అని ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, బిజెపి డివిజన్ అధ్యక్షుడు అత్తిలి వీర వర్ధన్ గౌడ్, డివిజన్ ఉపాధ్యక్షుడు,పెద్ద శ్రావణ్, బూత్ అధ్యక్షుడు ,హరికృష్ణ, బిజెపి నాయకులు మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు మెడకు చున్నీ చుట్టుకొని పదేళ్ల చిన్నారి మృతి

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి18(వాయిస్ టుడే) చున్నీతో ఆడుకుంటున్న పదేళ్ల చిన్నారికి ప్రమాదవశాత్తు మెడకు చుట్టుకొని మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ సురేందర్రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... జీడిమెట్ల డివిజన్ ఏరోనాటికల్ కాలనీలో నివాసం ఉంటున్న గణేశ్ రాఘవేంద్రకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. వీరిలో రెండవ కుమార్తె మహార్షి(10) ఆదివారం మధ్యాహ్నం సమయంలో తాము ఉంటున్న బిల్డింగ్ పై మరోచిన్నారితో కలిసి ఆడుకుంటుంది. కిటికిపై ఉన్న చున్నీతో ఆడుకుంటుండగా ప్రమాదవశత్తు మెడకు చుట్టుకొని ఊపీరి ఆడక తల్లడిల్లింది. ఇంకో చిన్నారి కిందకు వెళ్లి మహార్షి తల్లికి చెప్పడంతో హుటాహుటిన పైకి వచ్చి చూసేసరికి మెడకు చున్నీ కట్టి విగతజీవిలా పడి ఉంది. స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందిన్నట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సుభాష్ నగర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఏర్పాటు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి18(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ పరిధి కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులుగా డివిజన్ అధ్యక్షుడు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్, ప్రధాన కార్యదర్శిగా ద్వారంపూడి నాగిరెడ్డి, కోశాధికారి బి విజయభాస్కర్ రెడ్డి, ఉప అధ్యక్షులు ఎస్ చందు, ఓ వినోద్ కుమార్, పి రవీందర్ రెడ్డి, ఎండి యూసుఫ్, కదం రాహుల్, డి నాగేశ్వర్ రెడ్డి, సెక్రటరీలుగా సిహెచ్ గ్యాస్ ఫర్, కొమరయ్య, ఏ శేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీలుగా జి అనిత, ఫజియా, జి.బాలాజీ గౌడ్, స్వాతి, టి.లక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అంజిరెడ్డి, ఎన్.జగదీష్, ఎస్డి.అప్సర్, కే.శ్రీనివాస్, సంతోషి, బి.రవి ఎన్నికయ్యారు.

స్థానిక సమస్యలు తెలుసుకోడానికి జీడిమెట్ల వార్డులో పర్యటించిన భరత్ సింహారెడ్డి

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి18(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్, జీడిమెట్ల పరిధిలో ఆదివారం బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి పర్యటించారు. స్థానికులని అక్కడి సమస్యలు అడిగి తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డి కుమార్ స్వామి, మహిపాల్ రెడ్డి, యశ్వంత్, అరవింద్, సతీష్, కృష్ణ, సత్యనారాయణ, వెంకటేష్ చారి, లక్ష్మణ్, శ్రావణ్, ప్రవీణ్, అశోక్ చారి, శివశంకర్, రాజగోపాల్ చారి, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సరస్వతి, భవాని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో సంక్షేమ సంఘం ముందుకు రావడం అభినందనీయం

కూకట్ పల్లి : ఫిబ్రవరి18(వాయిస్ టుడే) రెయిన్బో విష్టాస్ రాక్ గార్డెన్ లో సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి.మధుసూదనరెడ్డి ఆధ్వర్యాన ఆదివారం తలసేమియా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. జరిగిన ఈ కార్యక్రమంలో 150 మంది నివాసితులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుకట్ పల్లి ఎసిపి, కుకట్ పల్లి ఎస్ హెచ్ ఓ పాల్గొని రక్తదానం చేసినవారికి ప్రశంసపత్రాలు అందజేసి సామాజిక సేవలో గేటెడ్ కమ్యూనిటీలు ముందుండటం గర్వించదగిన విషయమని కొనియాడారు. కార్యనిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

కులగణన చారిత్రాత్మక నిర్ణయం

- కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లెపు మహేందర్

హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 18 వాయిస్ టుడే : కులగణన అనేది చారిత్రాత్మక నిర్ణయం అని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లెపు మహేందర్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో మీడియాతో మాట్లాడుతూ శాసనసభలో బిసి సంక్షేమశాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన కులగణన తీర్మానానికి ఏకగ్రీవ తీర్మాణం ఆమోదం చెందడం రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తొలిమెట్టు అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భీమదేవరపల్లి మండల ప్రజల తరుపున స్వాగతిస్తున్నాయన్నారు. శాసనసభలో బిసి బిల్లు ప్రవేశపెట్టి ఆమోదానికి కృషి చేసిన ప్రభుత్వానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా కులగణన చేపట్టడం శుభపరిణామమన్నారు.

ఖనిలో మేడారం జాతరకు బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..!

పెద్దపల్లి జిల్లా: జనవరి. 18 (వాయిస్ టుడే) గోదావరిఖని: గోదారి నడి ఒడ్డున జరిగే సమ్మక్క సారక్క జాతర అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ..తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు గోదావరిఖని లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం %ూ=జ% ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు షెల్టర్ తో పాటు లహరి బస్సులను డిపో మేనేజర్ తో కలిసి ప్రారంభించారు . అనంతరం నూతన బస్సును ఎమ్మెల్యే స్వయంగా డ్రైవింగ్ చేస్తూ గోదావరి నది వంతెన వద్ద జరిగే సమ్మక్క జాతర ప్రాంగణం వరకు నడుపుకుంటూ వెళ్లారు. అనంతరం అక్కడ జరిగే అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. జాతర సమీపిస్తున్న తరుణంలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే రాజ్ ఠాకూర్ నూతన బస్సులకు రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి బస్సులను ప్రారంభించి. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు,నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

పేదింటి యువతి వివాహానికి పుస్తే మెట్టెల వితరణ

ఇప్పటివరకు 1016 పుస్తే మెట్టెలను అందించిన నేవురి మమత వెంకట్ రెడ్డి

వేములవాడ, ఫిబ్రవరి18, వాయిస్ టుడే: ఎల్లారెడ్డి పేట కు చెందిన ఏర్పుల పద్మ - బాలయ్య ల కనిష్ట పుత్రిక. ప్రవణ్య వివాహం వీర్ణపల్లి మండలంలోని గర్జనపల్లి కి చెందిన దోమకొండ మల్లయ్య - లక్ష్మి ల ప్రథమ కుమారుడు అభిషేక్ తో జరుగగా వీరి వివాహానికి ఎల్లారెడ్డి పేట తాజా మాజీ సర్పంచ్ నేవూరి మమత వెంకట్ రెడ్డి కీర్తి శేషులు వారి తల్లిదండ్రులు లక్ష్మి మల్లారెడ్డి ల జ్ఞాపకార్థం. పుస్తే మెట్టెలు అందజేశారు. అంతేకాకుండా వివాహ భోజనం కోసం 50 కిలోల బియ్యం కూడా అమ్మాయి కుటుంభానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మండల మాజీ అధ్యక్షుడు గన్న మల్లారెడ్డి,రైతు చర్చ మండలి అధ్యక్షుడు సందుపట్ల రాజిరెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు ఎనగందుల బాబు,తాజా మాజీ వార్డు సభ్యులు పందీర్ల శ్రీనివాస్, ద్యాగం లక్ష్మి నారాయణ,శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్,గంట వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలి

తొర్రూరు ఫిబ్రవరి 18, వాయిస్ టుడే : ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ల మధ్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని ఎస్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరా చారి డిమాండ్ చేశారు. ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ టి యు జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న డిఏ లు చెల్లించాలని, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. కర్మకాండము చేసిన ఉద్యోగికి 15 రోజుల వేతనాలతో కూడిన సెలవులు ఇవ్వాలన్నారు. కేజీవీబీ, ఎస్ ఎస్ ఏ లో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి మినిమం టైం స్కేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో వెంటనే స్కావెంజర్లను నియమించాలని కోరారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలన్నారు. ఆదాయ పన్ను పరిమితి రూ.10 లక్షలకు పెంచాలి అన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్ టి యు అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎస్టియు ప్రధాన కార్యదర్శి జి. యాకుబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, గుంటుక యాకయ్య, శ్రీనివాస్, రమేష్, హరికృష్ణ చారి, ముఖ్య సలహాదారుడు విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

బాల వికాస సేవలు అభినందనీయం

బాల వికాస సంస్థకు పిల్లల ఉన్నత చదువుల కోసం తన వంతుగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, లక్ష రూపాయల ఆర్థిక సాయం

- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్.

వాయిస్ టుడే - జమ్మికుంట: ఆదివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో వికాస(అనాథ) బాలల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వికాస బాలల పుట్టినరోజు వేడుకలకు ప్రణవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు బాల వికాస కోఆర్డినేటర్లు సభ్యులు పూలు చల్లుతూ బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని అన్నారు. కన్నతల్లిని ఉన్న ఊరును మర్చిపోకూడదనే నానుడిని నిజం చేస్తూ బాలక్క విదేశాల్లో ఉండి ఇక్కడ చేస్తున్న సమాజసేవలో ప్రతి ఒక్కరం పాలు పంచుకోనీ వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఆయన అన్నారు. కాలుష్యం పెరిగిపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని దానిని నివారించడానికి ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ నిషేధించాలని బాల వికాస పేరుతో బట్ట బ్యాగులు తయారు చేయించి అందరికీ అందజేయాలని దానికి తన వంతు సహాయం అందిస్తానని ఆయన తెలిపారు. ఉచితాలు ఎక్కువ రోజులు నిలబడవని నైపుణ్యం పెంచుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారు. వికాస బాలల పుట్టినరోజుకు తమ తమ పనులు విడిచిపెట్టుకొని ఇంత పెద్ద మొత్తంలో హాజరైన బాల వికాస తల్లులకు అభినందనలు తెలియజేశారు. కేక్ కట్ చేసి వికాస పిల్లలకు తినిపించి వారి వారి ఉదార స్వభావాన్ని ప్రేమను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య గూడేపు సారంగపాణి కసబోజుల వెంకన్న సుంకరి రమేష్ పర్లపెల్లి నాగరాజు ఎండి సజ్జత్ ఎండి సలీం ఎండి ఇమ్రాన్ జిడిపిఏ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభు, రాజేంద్రప్రసాద్ బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ సూపర్వైజర్ లత జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన కోఆర్డినేటర్లు సుమలత సరోజన జ్యోతి ఖాజాభీ అమూల్య బాలవికాస సభ్యులు పాల్గొన్నారు.

కదిలిన మానవత్వం.. కోమలతకు అండగా 'నా కలం అక్షర సత్యం ఫౌండేషన్'

చిన్నారి వైద్యానికి కదలివచ్చిన దాతలు

విరాళాలు సేకరించి బాధిత కుటుంబానికి అందచేసిన 40వేల ఆర్థిక సహాయం

రుద్రంగి, ఫిబ్రవరి18, వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన కోమలత అనే విద్యార్థిని ఈ నెల 11న నెరేళ్ళ గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష రాసి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు ఆటో ఢీకొనడంతో కొమలత ఎడమ కాలు కి తీవ్ర గాయమై కరీంనగర్ లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. అయితే విద్యార్థినిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేకపోవడంతో నా కలం అక్షర సత్యం ఫేస్బుక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా విరాళాలు సేకరించారు. సేకరించిన విరాళాలు ఆదివారం నా కలం అక్షర సత్యం జనరల్ సెక్రటరీ లక్కకుల శ్రీనివాస్ స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ చేతుల మిదిగా కొమలత తండ్రి భూమయ్యకు 42,000/- రూ, అందించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై మాట్లాడుతూ... నిరుపేద కుటుంబానికి చెందిన కొమలత కు అండగా నిలిచిన నా కలం అక్షర సత్యం టీం సభ్యులను అభినందించారు.

నా కలం అక్షర సత్యం ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ లక్కకుల శ్రీనివాస్ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబానికి చెందిన ముద్దలా భూమయ్య కూతురు వైద్యానికి తమ వంతుగా బొల్లి కుమార్ 5000, సింగిరెడ్డి ప్రియ వెంకట్ రెడ్డి -5000/-, దండిగపు రవి - 5000/-, కామెండర్ బ్యాచ్ వారు 5000/- తో పాటు ఇతర దాతలు తమకు తోచిన సహాయం చేసారు. అలాగే మానాల గ్రామానికి చెందిన జక్కు గంగాధర్ తన మిత్రుల ద్వారా 34,000 రూ, విరాళాలు అందించి కొమలత కుటుంబానికి ఆసరాగా నిలిచారు.

కొమలత వైద్యానికి దాతలుగా పంప్పిన వారికి అలాగే జక్కు గంగాధర్ కు బాధిత కుటుంబ సభ్యుల తరుపున, నా కలం అక్షర సత్యం ఫౌండేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి నా కలం అక్షర సత్యం ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి అశోక్, బొల్లోజి రవి కుమార్,తూమ్ జెలందర్, సుమన్, జక్కు గంగాధర్, అంగారకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ కరస్పాండెంట్ అవార్డు అందుకున్న అరవింద పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పంచకం నర్సయ్య

వరంగల్, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి) గ్రేటర్ వరంగల్ నగరంలోని రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పంచకం నర్సయ్య బెస్ట్ కరస్పాండెంట్ అవార్డు అందుకున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పంచకం నరసయ్య మాట్లాడుతూ 2023-2024 సంవత్సరంలో ఉత్తమ సేవలు అందించినందుకు గుర్తించి ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ (ఐబిఓ) వారు మెమోంటో, శాలువాతో ఘనంగా సత్కరించి అవార్డును ఇచ్చినట్లు అయన తెలిపారు. ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ (ఐబిఓ) సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం పట్టణంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధానోత్సవములో ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ, ఖమ్మం అర్బన్ సిటీ ఇన్ఫ్రా డెవలపర్ రమేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్ ఎం వెంకట్ రెడ్డి, కూసూరి శ్రీనివాస్, జోయల్ డేనియల్ చేతుల మీదుగా అయన ఈ అవార్డును అందుకున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐబిఓ రాష్ట్ర ఇన్చార్జి కావ్య, జిల్లా ఇన్చార్జి దివ్యస్వాతి, శ్వేతా త్రిష, కిరణ్, సాత్విక్, నాగేశ్వరరావు, పవన్, రాష్ట్రంలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు నీలోజిపల్లికి మంత్రి పొన్నం ప్రభాకర్ రాక

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఫిబ్రవరి 18: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజుపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి మంత్రి పొన్న ప్రభాకర్ రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నీలోజిపల్లిలో గాంధీ విగ్ర ఆవిష్కరణ అలాగే చత్రపతి శివాజీ విగ్రహ అవిస్కరణ కార్యక్రమానికి వస్తున్నట్లు తెలిపారు ఆయనతోపాటు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరవుతున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

మానాలలో పనిచేయని నిఘా నేత్రాలు!

- రెండేళ్ల నుంచి పట్టించుకోని అధికారులు..

- గ్రామాల్లో విస్తరించని సిసి కెమెరాలు

- ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు..

వేములవాడ, ఫిబ్రవరి18, వాయిస్ టుడే ప్రతినిధి: ఏ క్షణాన ఏమి జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. గ్లోబలైజేషన్ ప్రపంచంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రతి సంఘటనను నిఘా నేత్రాలు నిక్షిప్తం చేసుకుంటాయి. దీంతో సంఘటనకు బాధ్యులైన కారకులను తక్షణమే గుర్తించేందుకు వీలవుతుంది. ఒక రకంగా చెప్పాలంటే సీసీ కెమెరాలు నిరంతరం పర్యవేక్షించే నిఘా నేత్రాలు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, చోరీలు, తదితర నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

నేరాలను అరికట్టడంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహిస్తోంది. ప్రధాన కూడళ్లతో పాటు కీలక ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ఆలోచన బాగున్నప్పటికీ వాటి నిర్వహణ మర్చిపోయారు తద్వారా నిఘా నేత్రాల నిర్వహణ మూడు నాళ్ల ముచ్చటగానే మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. పనిచేయని సిసి కెమెరాలు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు నిర్వహణ లేక మూలనపడ్డాయి. పోలీసుల ప్రోత్సాహంతో ముందుకు వచ్చిన గ్రామస్తులు విరాళాల ద్వారా గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. తొలినాళ్లలో వాటి నిర్వహణ బాధ్యతలను గ్రామ పంచాయితీ చేపట్టగా ప్రస్తుతం వాటిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. గ్రామంలోని ప్రధాన బస్టాండ్ లైనా నంది బస్టాండ్, స్థూపం బస్టాండ్ లోని మార్కెట్ ప్రదేశాల్లో విరివిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటి నిర్వణను గాలికొదిలేయడంతో అందరి ప్రయత్నం, డబ్బు బూడిదలో పోసిన పన్నీరులా మారింది. నేరాల అదుపునకు సీసీ కెమెరాలను ఏర్పాటును అందరూ ప్రోత్సహించారు.

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం. ఇదీ! జిల్లా పోలీసు యంత్రాంగం తరచూ చెబుతున్న మాటలు. అలాంటిది నేర నియంత్రణలో కీలకంగా పని చేసే నిఘా నేత్రాలు పని చేయకపోయినా పట్టించుకున్న నాథుడు లేడు. దీంతో ఎక్కడైనా చోరీ గానీ, ప్రమాదం గానీ జరిగినప్పుడు నిందితులను గుర్తించడం పోలీసులకు సవాల్ గా మారుతుంది...

గిరిజన గ్రామాల్లో ఇంకా ఏర్పాటు కానీ నిఘా నేత్రాలు.. :-

కొత్తగా ఏర్పడిన రుద్రంగి మండలంలోని రుద్రంగి తో పాటు తొమ్మిది గ్రామపంచాయతీలుగా ఏర్పాటు అయ్యాయి. ఐతే ఇందులో ఒక రుద్రంగి మండలకేంద్రంలోనే నిఘా నేత్రాలు పనిచేస్తున్నాయి. వాటి నిర్వహణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చూసుకుంటున్నారు. వీటిలో కేవలం మానాల గ్రామంలో కేవలం ప్రధాన కూడళ్లలో నిఘా నేత్రాలను అమర్చారు. గత రెండళ్లుగా నిర్వహణ లోపంతో పనిచేయడం లేదు. మిగతా ఎనిమిది గ్రామాలైనా గైది గుట్ట, అడ్డబోర్ తండా, దేగవత్ తండా,విరుని తండా, చింతామణి తండా, బడి తండా, రూప్ల నాయక్ తండా సర్పంచ్ తండా గ్రామలల్లో ఏర్పాటు చేయడంలో చొరవ తీసుకోలేదు. అన్ని గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి తమ గ్రామాలలో కూడా విధిగా నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను అదుపు చేయడంలో నిఘా నేత్రాలు కీలకపాత్ర పోషిస్థాయి...

నేరాలను అరికట్టడంలో నిఘా నేత్రాలు ఎంతో కీలకం..!

శాంతి భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయి. గ్రామాల్లో రాత్రి పూట దొంగతనాలు జరగకుండా, చైన్స్నాచింగ్, ట్రిపుల్ రైడ్, ఓవర్లోడ్, అతివేగంతో వాహనం నడపడం, రోడ్డు ప్రమాదాలు చేసి తప్పించుకునే వారిని పట్టుకోవడానికి నేరస్తులను, నేరాలను అరికట్టేందుకు, అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయడంతో పాటు గ్రామాల్లో సైతం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయి.

సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూర్ ఫిబ్రవరి 18, వాయిస్ టుడే: రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ గా నియమితులైన వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య ను పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరిని నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు.

అయోధ్యకు బయలుదేరిన విశ్వహిందూ పరిషత్ కర సేవకులు

వరంగల్ 18 పిబ్రవరి (వాయిస్ టుడే ప్రతినిధి) అయోధ్యలోని శ్రీ బాల రాముని ఆలయాన్ని దర్శించేందుకు వరంగల్ నగరం నుంచి ఆదివారం కరసేవకులు బయలుదేరారు. 1992 డిసెంబర్ 6న అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేతలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్,ఆర్ ఎస్ ఎస్, కర సేవకులు రంగసాయపేటకు చెందిన కొల్లూరు యోగానంద్, ఉరుసు ప్రాంతానికి చెందిన మేకల లింగమూర్తి, హనుమకొండ ప్రాంతానికి చెందిన కొలిపాక కరుణాకర్ అయోధ్యకు రైలులో బయలుదేరారు.ఈ సందర్భంగా వీరిని రంగసాయపేటకు చెందిన మండల పరశు రాములు, గుండు పూర్ణచందర్, తదితరులు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొల్లూరు యోగానంద్ మాట్లాడుతూ ఆరోజు రామ మందిర నిర్మాణములో భాగంగా తాము కరసేవ చేసామని ఆ సమయం లో కారసేవకులుగా వెళ్లిన వారిలో ఖిలా వరంగల్ మండలం నుండి ముగ్గురిని బాల రాముని దర్శనము కు ఎంపిక చేశారాని, రంగా సాయి పేట నుండి తను ఈరోజు రామ మందిరం నిర్మాణం తర్వాత తిరిగి అయోధ్యకు వెళుతుండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇది తన అదృష్టంగా భావిస్తున్నామని యోగానంద్ వివరించారు. ఇదిలా ఉండగా అయోధ్యకు బయలుదేరుతున్న కర సేవకులకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ఒక్కొక్కరికి ఐడి కార్డు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కరసేవకులు అయోధ్యకు వెళ్లి తిరిగి వచ్చేవరకు అన్ని రకాల ఖర్చులు, వసతులు అన్ని వారే చూసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరశురాములు, గుండు పూర్ణచందర్, ఎలుగు అశోక్, పాకాల మనోహర్, మరుపల్లె కొమరన్న, మిట్టపల్లి కపిల్ కుమార్, మాచర్ల దీన్ దయాల్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన MLA దొంతి

నర్సంపేట(వాయిస్ టుడే) నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఖానాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తక్కళ్ళపెల్లి కృష్ణ-పద్మ దంపతుల కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులు సాయి ప్రసన్న మహేష్ లను ఆశీర్వదించారు. అదేవిధంగా ధర్మరావుపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు కొనుకటి ప్రభాకర్ రెడ్డి-కవిత దంపతుల కూతురువివాహానికి హాజరై నూతన వధూవరులు అక్షయ రెడ్డి అఖిల్ రెడ్డి లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్ల జగన్మోహన్ రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పాలాయి శ్రీనివాస్, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాద్ రావు, దుగ్గొండి మండలపార్టీ అధ్యక్షుడు ఎర్రల బాబు, నాయకులు కమాలుద్దీన్, సుధన్, శ్యామ రవి లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

వరంగల్ వెంకటేశ్వర ఆలయంలో వైభవోపేతంగా శ్రీ పుష్పయాగం

వరంగల్ ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి) గ్రేటర్ వరంగల్ నగరంలోని బట్టల బజార్ బాలానగర శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్నటువంటి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు ఆదివారం రాత్రి స్వామివారికి శ్రీ పుష్ప యాగాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 12 రకాల పుష్పాలతో స్వామివారిని అభిషేకించారు. వందలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని భక్తి పారవైశ్యం తో తన్మయత్వం చెందారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎలపాటి రత్నాకర్ రెడ్డి, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పరాశరం శ్రీనివాసచార్యులు, రాఘవాచారి అర్చక బృందం, గందే గోవిందరాజులు, రవ్వ కృష్ణమూర్తి, గుమ్మడవెల్లి సత్యనారాయణ, కొండూరు జ్ఞానేశ్వర్, గర్మిళ్ల వెంకట లక్ష్మీనరసయ్య, కాగితపు నందకిషోర్, మాధురి, శ్రీవారి ఉత్సవ సమితి మొదలైన భక్త బృందాలు పాల్గొన్నారు.

తేజ విద్యాలయ మాతోట కార్యక్రమం విద్యార్థులకు ఆదర్శం

- రైతుబడి రాజేందర్ రెడ్డి

కోదాడ ,ఫిబ్రవరి18 (వాయిస్ టుడే ప్రతినిధి) తేజ విద్యాలయ , కోదాడ విద్యార్థులు వినూత్నంగా సాగుచేస్తున్న "మా తోట" కార్యక్రమాన్ని ప్రముఖ యూట్యూబర్ రైతుబడి రాజేందర్ రెడ్డి ఈరోజు సందర్శించడం జరిగింది. తేజ విద్యార్థులు పాఠశాల జీవ శాస్త్ర విద్యలో భాగంగా మ్రొక్కల పెంపకం , పర్యావరణం , సేంద్రియ వ్యవసాయ విధానాల మీద అవగాహన పెంచడం కోసం మాతోట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా వినూత్న వ్యవసాయ విధానాలను తన యూట్యూబ్ ఛానల్ " రైతుబడి " ద్వారా అందిస్తూ 13 లక్షల వీక్షకులను పొందిన జూలకంటి రాజేందర్ రెడ్డిని విద్యార్థులతో "ముఖా ముఖి " చర్చా కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆహ్వానించడం జరిగింది. విద్యార్థులు పాఠశాల లోనే ఒక ఎకరం విస్తీర్ణంలో ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయించడం జరుగుతుంది. వివిధ రకాల పంటలను విద్యార్థులకు పరిచయం చేయడం, విత్తనాలను సేకరించడం, భద్రపరచడం, మడులు తయారు చేయడం, పాత వస్త్రాలతో మల్చింగ్ చేయడం, జీవామృతం తయారీ, పంట మార్పిడి విధానం, నీరు పొదుపుగా వాడటం వంచి అనేక విధానాలను పాటించడాన్ని రాజేందర్ రెడ్డి చూసి విద్యార్థులను మరియు అధ్యాపకులను అభినందించడం జరిగింది. విద్యార్థులతో ముఖా ముఖి చర్చలో పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ప్రతి పాఠశాలలోను పిల్లలకు ఈ తరహా ప్రకృతి పాఠాలను చదువుల్లో భాగంగా చేయాలని చెపుతూ ఇక్కడ నిర్వహించే 'మాతోట' కార్యక్రమం అన్ని పాఠశాలలకు , విద్యార్థులకు ఆదర్శం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తేజ విద్యాలయ మాతోట నిర్వాహకుడు గొబ్బి నాగేశ్వరరావు, జీవశాస్త్ర అధ్యాపకులు మాదురి శ్రీనివాస్ , ప్రిన్సిపల్ రమాసోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మంత్రిప్రగడ వేణుగోపాలరావు పాల్గొన్నారు.

ఇమాంపేట సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన సెక్రెటరీ సీతాలక్ష్మి.

సూర్యాపేట, ఫిబ్రవరి18 (వాయిస్ టుడే ప్రతినిధి) ఆదివారం సాయంత్రం సూర్యాపేటలోని హిమాంపేటలో గల సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల/ కళాశాల జరుగుతున్న సంఘటన లను పరిశీలించడానికి సోషల్ వెల్ఫేర్ గురుకుల సెక్రటరీ సీతాలక్ష్మి సందర్శించారు. పాఠశాల తరగతి గదులను, భోజనశాలను ,బాలికల విశ్రాంతి గదులను ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని పెంపొందించడం, పిల్లలతో మనమేకమై వారిని ఆటపాటలతో ఆనందం ఆనందంపజేయాలని, పిల్లలతో పాటుగా సిబ్బంది కూడా ఆటపాటలతో కలిసి ఉండాలని, వారికి అన్ని విషయాలలో మానసిక ధైర్యాన్ని నింపాలని, చదువుతోపాటుగా అన్ని విషయాలలో బాలికలు పాల్గొనేలా వారికి తెలపాలని, విద్యార్థుల మానస విల్లాసం ,విద్యార్థుల శారీరిక కార్యకలాపాలు విద్యార్థుల తల్లిదండ్రులతో సంబంధాలు, సిబ్బంది విద్యార్థులను ఉత్సాహపరుస్తూ చదువుపై ఆసక్తి పెరిగేలా మంచి వాతావరణం గురుకులాలలో ఉండాలని సెక్రటరీ సూచించారు. ప్రభుత్వం విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని పెంపొందించడం కోసం సైకాల దుస్తుల చేత కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కమిటీలో సభ్యులుగా డాక్టర్ అనిల్ హెచ్ ఓ డి డిపార్ట్మెంట్ ఆఫ్ సైక్రియాట్రి సూర్యాపేట, డాక్టర్ సరస్వతి మనోరోగచికిత్స విభాగం , జ్యోతి పద్మ డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ వికారాబాద్, ఉమామహేశ్వరి ఓ ఎస్ డి స్టూడెంట్ కౌన్సిలింగ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలోసెక్రెటరీ వెంట జాయింట్ సెక్రెటరీ అనంతలక్ష్మి ప్రశాంతి నల్గొండ రీజినల్ కోఆర్డినేటర్ అరుణ కుమారి ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎం ప్రేమలత జూనియర్ లెక్చరర్స్ కే హైమావతి పి రమాకుమారి డి శ్రీలత సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌ను కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

సూర్యాపేట /కోదాడ :ఫిబ్రవరి18 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని ,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదిమల్ల సురేష్ ఆదివారం హైదరాబాద్ లోని ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లు,తాగునీరు సాగునీరు,లిఫ్టులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు లతోపాటు మండలంలో ఉన్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని మంత్రిని వారు కోరగా స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ,తాను గతంలో ఏ విధంగానైతే నియోజకవర్గం లో ఉన్న అన్ని మండలాలతో పాటు నడిగూడెం మండలాన్ని అభివృద్ధి చేశామో అంతకుమించి ఎక్కువ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటామని వారికి అండగా ఉంటామని తెలిపారు.

ప్రజలు పుకార్లు నమ్మవద్దు

అనుమానిత వ్యక్తుల సమాచారం పోలీసు వారికి తెలపాలి

పిల్లలను కిడ్నాప్ చేసే వారు అంటూ దాడులు చేయొద్దు: ఎస్పి రాహుల్ హెగ్డే

సూర్యాపేట, ఫిబ్రవరి.18 (వాయిస్ టుడే ప్రతినిధి) పిల్లలను కిడ్నాప్ చేసే గ్యాంగ్ లు తిరుగుతున్నాయి అని కొద్ది రోజులుగా పుకార్లు వస్తున్నాయి, ఇలాటివి ప్రజలు నమ్మవద్దు, ఇది పుకారు మాత్రమే, దీనిలో వాస్తవం లేదు, జిల్లా పోలీసు పటిష్ట నిఘా ఉంచినది అని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తోగరాయి గ్రామంలో ప్రజలు అనుమానంతో ఒక వ్యక్తిపై దాడి చేసి పట్టుకుని పోలీసు వారికి అప్పగించారు, కోదాడ రూరల్ పోలీసు వారు ఘటన స్థలానికి చేరుకుని అనుమానిత వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా అతని మానసిక స్థితి సరిగాలేదు అని తెలిసినది. పుకార్లు సృష్టించి ప్రజల్లో భయాందోళనలు కలిగించవద్దు అని ఎస్పి కోరినారు. ప్రజలు, తల్లిదండ్రులు పుకార్లను నమ్మవద్దు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు, సూర్యాపేట జిల్లా పోలీసు స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ నంబర్ 8712686026 తెలపాలని ఎస్పి విజ్ఞప్తి చేసినారు. అనుమానంతో ఎవ్వరిపై కూడా భౌతిక దాడులకు పాల్పడవద్దు అని ఎస్పి కోరినారు.

ఈనెల 20న టి యు డబ్ల్యూ జే ఐజేయు సూర్యాపేట జిల్లా సర్వసభ్య సమావేశం

జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి రావాలి

సూర్యాపేట/కోదాడ : ఫిబ్రవరి 18(వాయిస్ టుడే ప్రతినిధి) ఫిబ్రవరి 20న తుంగతుర్తి లోని సిరి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు జరిగే సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా సర్వసభ్య సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు తరలిరావాలని ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గింజల అప్పిరెడ్డి,శంకరమంచి రవీందర్ శర్మ, జర్నలిస్టులపై దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాదే రాము,కోదాటి విక్రమరావు లు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. జర్నలిస్టుల హక్కుల కోసం టి యు డబ్ల్యూజే ఐజేయు అహర్నిశలు కృషి చేస్తుందని వారు వివరించారు. రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన విరహత్ అలీ,ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ, సూర్యాపేట జిల్లాలోని శాసనసభ్యులు, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల నాగేశ్వరరావు, డాక్టర్ బంటు కృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని వారు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అందరూ జర్నలిస్టులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

గురుకుల కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎంపికైన జిల్లేపల్లి శోభన్‌కు ఘన సన్మానం

మునగాల ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే) మునగాల మండలం తాడువాయి గ్రామంలో ప్రతి యొక్క యువతీ యువకులు క్రమశిక్షణతో చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని గురుకుల కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జిల్లేపల్లి శోభన్ బాబు అన్నారు. మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో ఇటీవల వెలువడిన గురుకుల కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఫలితాలలో రాష్ట్రంలో రెండో ర్యాంక్ సాధించిన జిల్లేపల్లి శోభన్ బాబు గ్రామ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు యువకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోమపంగు గోపి,జిల్లేపల్లి శ్రీనివాస్,జిల్లేపల్లి సుమన్,రవి,మచ్చ పాండు, సైదిబాబు, వెంకటేశ్వర్లు, గురుస్వామి, మచ్చ వెంకటేష్, పలువురు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు.

మునగాల ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే) మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా వృద్ధాశ్రమ లో చిలుకూరు మండలం బేతవోలు గ్రామస్తులు అక్కినపల్లి వీరచారి కుమారుడు సాయి కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం రోజు వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం, సీట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంగి శెట్టి సుధాకర్, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు జయమ్మ, తడకమళ్ళ శ్రీనివాస్. రేకం నరేష్. రాందేని నరసింహారావు' దొంగరి నరసింహారావు, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినుల మరణాలపై సమగ్ర విచారణ జరపాలి

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్

సూర్యాపేట ,ఫిబ్రవరి 18(వాయిస్ టుడే ప్రతినిధి) ఇమామ్ పేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్ మీడియట్, 10వ తరగతి చదువుతున్న దగ్గుపాటి వైష్ణవి, ఇరుగు హస్మిత ల మరణాల పై సమగ్ర విచారణ జరపాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో హస్మిత మృత దేహాన్ని పరిశీలించి, తల్లి తో మాట్లాడి వివరాలు తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వారం రోజుల వ్యవధిలో ఒకే పాఠశాలకు చెందిన ఇద్దరు అమ్మాయిలు మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. వైష్ణవి మృతి చెందిన సందర్భంగా తోటి విద్యార్థులతో కలిసి ఆమెను కాపాడటం కోసం ప్రయత్నించినా వారిలో హస్మిత ఒకరని అన్నారు. నాటి నుండి సెలవులు ఇవ్వడం తో ఇంటికి వెళ్ళిన హస్మిత భయాందోళన తో,మానసికంగా ఇబ్బందులు పడుతుందన్నరు. వైష్ణవి మృతిలో భాగంగానే హస్మిత ఘటన జరిగిందన్నారు. గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న వరుస ఘటనలపై ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. నేటికీ వైష్ణవి మృతికి సంబంధించి ప్రాథమిక వివరాలు కూడా వెళ్ళదించకపివడం సరికాదన్నారు. ఆడపిల్లలు వరుసగా మరనిస్తుంటే జిల్లా ఎస్ పి, కలెక్టర్ పాఠశాలను సందర్శించక పోవడం సరికాదన్నారు. కంటి తుడుపు చర్యగా ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేసి చేతులు దులుపు కున్నరని అన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ రంగంలోకి దిగి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకొని విద్యార్థినుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమపంగు నర్సయ్య,ఇరుగు క్రాంతి,గోపి,సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

క్యాతనపల్లి మొట్టమొదటి గ్రామ సర్పంచ్ బద్రి వెంకటయ్య 37వ వర్ధంతి

రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 18 వాయిస్ టుడే: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గల వృద్ధుల వికలాంగుల అనాధశ్రమం లో క్యాతనపల్లి మొట్టమొదటి గ్రామ సర్పంచ్ బద్రి వెంకటయ్య 37వ వర్ధంతి సంధర్భంగా వారి మనుమడు బద్రి సంతోష్ కుమార్ తాత పేరును స్మరించుకుంటూ ఆయన ఊరికి చేసిన సేవలను కొనియాడుతూ వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం వృద్ధులకు, వికలాంగులకు, అనాధలకు భోజనం మరియు పండ్లు పంపిణీ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ క్యాతనపల్లి మొట్టమొదటి ఏకగ్రీవ గ్రామ సర్పంచ్ బద్రి వెంకటయ్య 37వ వర్ధంతి వృద్ధాశ్రమం లో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని 1958 నుండి 1971 వరకు మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారనీ అప్పట్లో బద్రి వెంకటయ్య కు క్యాతనపల్లి దుబ్బపల్లి, కురుమపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో భూములు ఉండేవి తరచూ రైతులతో వివిధ అంశాలపై చర్చించడం, పెళ్లిళ్లు అయినా కుటుంబంలో ఎవరైనా చనిపోయిన ఆర్థికంగా సహాయం చేయడం తన సొంత ఖర్చుతో కరెంటు, రోడ్లు వేయించడం ఏ కష్టం వచ్చినా గ్రామస్తులకు పెద్దదిక్కుగా ఉండేవాడని, జిల్లాలోని ముఖ్య నాయకులతో సత్సంబంధాలు ఉండడం ఇలా అందరికీ పరిచయస్తుడు కావడంతో గ్రామస్తులందరూ ఆయనను సర్పంచిగా మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, బద్రి వెంకటయ్య తండ్రి బద్రి రామయ్య స్వాతంత్ర సమరయోధుడని రజాకార్ల చేతిలో మరణించడం జరిగిందని తెలిపారు. .

ఘనంగా నాయకుల చిత్ర పటాలకు పాలాభిషేకం

ధర్మపురి : ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే) జగిత్యాల జిల్లాలోని జగిత్యాల పట్టణ కేంద్రంలో గల స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద ఆదివారం రోజు సాయంత్రం వేళలో కుల గణన తీర్మానం పట్ల బీసీ సంఘము జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభ యందు సమగ్ర కుల గణన తీర్మానం శుక్రవారం రోజు ఏకగ్రీవంగా ఆమోదం పోందడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికీ బీసీ విద్యార్థి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లోని ప్రజల వాస్తవ స్థితి గతుల వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు సామాజిక ఆర్థిక కుల గణన నిమిత్తం ప్రవేశ పెట్టిన తీర్మాన శుభ సంధర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ మంత్రి కరీంనగర్ పట్టభద్రుల శాసన మండలి సభ్యుడు తాటి పర్తి జీవన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చిత్ర పటాలకు ఘనంగా పాలాభి షేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమ నిర్వహణ శుభ సంధర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కుల గణన తీర్మానం ఆమోదం పోందడంతో పాటు తెలంగాణ రాష్ట్రం లోని బీసీ వర్గాలకు వరంగా మారుతోందని జనాభా ప్రాతిపదికన తమకు వాట కల్పించాలని బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాలుగా తాము చేస్తున్న పోరాటం నేరవెరబోతుందుంది అని ఆయన తన ఆశాభావంను వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, గుడీ మల్ల శేకర్, పోరండ్ల శివ కుమార్, పోలాస శ్రీకాంత్, బీసీ సంఘము నాయకులు, బీసీ విద్యార్థి సంఘము నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

చేవెళ్ల..ఫిబ్రవరి 18(వాయిస్ టుడే) ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తమ్ముడు అయిన శ్రీ కొండల్ రెడ్డి నీ స్వగృహంలో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ శ్రీ పామేన భీమ్ భరత్, సతీమణి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీమ్ భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన,రవళి గోపీకృష్ణ అమ్డపూర్ మాజీ సర్పంచ్ 10 మంది బి ఆర్ ఎస్ నాయకులు, అమనెందర్ రెడ్డి కేతిరెడ్డి పల్లి సీనియర్ నాయకులు,పరంధామగౌడ్ దయానంద గౌడ్ రెడ్డి పల్లి, వీరిని కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు..అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న షాబాద్ దర్శన్ (SC సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,గౌరి సతీష్ (రాష్ట్ర అధికార ప్రతినిధి),మండల అధ్యక్షులు తమ్మలి మాణయ్య ,చంద్రారెడ్డి (PACS చైర్మన్)సీనియర్ నాయకులు భద్రప్ప,మండల ఉపాధ్యక్షులు మర్రి రవీందర్ ,సీనియర్ నాయకులు బాలకృష్ణ, శ్రీరామ్ నగర్ ఎంపీటీసీ రాంరెడ్డి, నారాయణపురం మహేందర్(ఫిషర్మన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి ,బిక్షపతి ముదిరాజ్(ఫిషెర్మన్ మండల అధ్యక్షులు),జైపాల్ రెడ్డి,మహేందర్ రెడ్డి, శంకర్,ప్రవీణ్ ,మాధపురం విజయ్ రాజ్(మండల ప్రధాన కార్యదర్శి,వెంకట్ రెడ్డి,సామ జగన్,వెంకటేష్ (బీసీ సెల్ మండల అధ్యక్ష్యులు),సురేష్,కృష్ణ,మహేందర్ (కేతిరెడ్డి పల్లి గ్రామ అధ్యక్షులు),నరసింహారెడ్డి,వెంకట్ రెడ్డి(రైతు సంఘం మండల అధ్యక్షులు),నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కుటుంబాలకు సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలి

ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి18) గిరిజన కుటుంబాలకు మేలు జరిగే విధంగా విద్యా వైద్యం ఆశ్రమ పాఠశాలలు మరియు గురుకులాలలో విద్యా వ్యవస్థను బలిపేతం చెసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గిరిజన గ్రామాలలో నివసించే ఆదివాసి గిరిజనులకు గిరిజన పిల్లలకు విద్యా వైద్యం ఉపాధికి బాటలు వేసే విధంగా ఐటిడిఏ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఐటీడీఏ పరిధిలో గిరిజన జీవన స్థితిగతులు మెరుగుపడాలంటే విద్య అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. రెసిడెన్షియల్ ఆశ్రమ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. 10 వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఉన్నత చదువులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. ఇట్టి విషయమై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెంచాలని ఇంటర్ నుండే ఉన్నత చదువులకు వెళ్లేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. పోడు భూములల్లో వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులకు 2005 సంవత్సరం ఆగస్టు 9వ తారీఖు నాడు మూడున్నర లక్షల ఎకరాలకు సోనియా గాంధీ మరియు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఉన్న సమయంలో దివంగతులైన రాజశేఖర్ రెడ్డి సీఎం హయాంలో పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. అలాగే ఆ రోజులలో పాఠశాలలు, హాస్టల్స్ లో స్వయంగా పరిశీలించి సమస్యలన్నీ తెలుసుకొని మౌలిక వసతులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. మారుమూల గిరిజన గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యుల సమస్య మరియు ఏఎన్ఎం, అంబులెన్స్ సమస్య ఉన్నట్లు మా దృష్టికి వచ్చినందున, ప్రస్తుతం రిమోట్ ఏరియా పి హెచ్ సి లలో సరిపడే సిబ్బంది లేకపోతే లోకల్ గా ఉన్న నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు కాంట్రాక్టు బేస్ పై నియమించి గిరిజనులకు వైద్య సేవలు అందే విధంగా చూడాలని

చెప్పారు. 100 పడకల ఆస్పత్రి మొదలుకొని పీహెచ్సీలలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని 24 గంటలు పని చేసే విధంగా సంబంధిత వైద్య అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు.

ఐటీడీఏలు అభివృద్ధి చెందడానికి అన్ని విధాల చర్యలు చేపడతామని ముఖ్యంగా గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పండ్ల తోటల పెంపకం కొరకు ప్రతి మండలంలో ఫ్రూట్ ప్లానిషన్స్ విరివిగా చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గిరిజన రైతులకు అధిక శాతం నిధులు కేటాయించి ఆయిల్ ఫామ్ సాగుకు ఆర్థికపరమైన వెసులుబాటు కల్పిస్తామని చెప్పారు. ఆ దిశగా గిరిజన రైతుల కొరకు జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి దృష్టి పెట్టాలని అలాగే గిరిజన రైతుల భూ సమస్యలు పరిష్కరించి భూ పంపిణీ చేసి వ్యవసాయం అభివృద్ధికి పాటుపడతామని ఆయన అన్నారు. ఇందిర జలప్రభ కార్యక్రమంలో గిరిజన రైతులకు సబ్సిడీపై కరెంటు మోటార్లు భూముల అభివృద్ధి చేయడం జరిగిందని, మరల ఆ పథకాన్ని పున ప్రారంభించడానికి వాటికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసే పంపిస్తే త్వరలో ఇందిరా జల ప్రభ పథకాన్ని ప్రారంభిస్తామని ఆయన అన్నారు. అలాగే గిరిజన గ్రామాలలోని రైతులకు పాసుబుక్కుల విషయంలో చాలా సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలు తీర్చడానికి ధరణి కమిటీని వేశామని కమిటీ ద్వారా రిపోర్టు రాగానే భూ సమస్య అనేది పరిష్కారం చేస్తామని, భద్రాచలంలోని గోదావరి కరకట్టను పెంచడానికి కృషి చేస్తామని గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఆటంకం కలిగించకూడదని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అలాగే అంగన్వాడి కేంద్రాల్లో పని చేసే టీచర్లకు ఆయాలకు పెండింగ్ వేతనాలు త్వరలో అందే విధంగా చర్యలు తీసుకుంటామని మహిళా సంఘాల గ్రూపులకు వడ్డీ లేని రుణాలు అందించి సంఘాలు బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గిరిజన గ్రామాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ జిల్లా అధికారుల సమన్వయంతో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కలిసికట్టుగా సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పార్లమెంటు సభ్యులు కవిత, శాసనసభ్యులు రాందాస్ నాయక్, పాయం వెంకటేశ్వర్లు, కూనంనేని సాంబశివరావు, జారి ఆదినారాయణ, కోరం కనకయ్య, తెల్లం వెంకటరావు ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, ప్రియాంక అలా, ఓ ఎస్ డి కృష్ణ భాస్కర్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ తదితరులు పాల్గొన్నారు.

నామ సైదులు ఆధ్వర్యంలో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ 85వ వర్ధంతి

ఎల్ బి నగర్ ఫిబ్రవరి 18(వాయిస్ టుడే) అంస ఓయూ అధ్యక్షులు నామ సైదులు అధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ 85 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ సంఘసంస్కర్త, దళిత ఆత్మగౌరవ పతాక, దళితోద్యమా తొలిపొద్దు భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ సంస్థానంలో దళిత బాలికల కోసం 26పాఠశాలు స్థాపించి వారి అభ్యున్నతి కోసం కృషి చేశారు అని అన్నారు. యావత్ విద్యార్థులోకం భాగ్యరెడ్డి వర్మ విశ్వసించినటువంటి లక్ష్యాలు ఆశయాలు కోసం పనిచేయాలని సమ సమాజ స్థాపనకు అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నెల్లి సత్య, దుర్గం వినోద్, కరుణాకర్, గోవర్ధన్, హరికృష్ణ, నగేష్ తదితరులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల యూనియన్ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న పటాన్చెరువు మాజీ సర్పంచ్ దేవేందర్ రాజు



పటాన్చెరు ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే): భవన నిర్మాణ రంగంలో ఉన్నటువంటి అన్ని రకాల మేస్త్రి, మట్టి పని, సెంట్రింగ్, కార్పెంటర్, ఎలక్ట్రికల్, ప్లంబర్ ఇలా అన్ని రకాల కార్మికులకు బాసటగా నిలిచే విధంగా భవన నిర్మాణ కార్మికుల ట్రేడ్ యూనియన్ స్థాపిస్తూ అలాగే కార్మికులందరికీ ఇన్సూరెన్స్ వంటివి అందించడానికి యూనియన్ పని చేస్తుందని అన్ని రకాల కార్మికులకు ముందుండి సహాయ సహకారాలు అందిస్తామని యూనియన్ నాయకులు తెలిపారు. తమతో ఎలాంటి అవసరం ఉన్న ముందుంటామని దేవేందర్ రాజు తెలిపారు.

జాతరకు వెళ్లే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించండి

రద్దీని అంచనా వేసుకొని బస్సుల ఏర్పాటుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి

అవసరమైతే ప్రైవేటు బస్సులను అద్దె ప్రాతిపదిక ఏర్పాటు చేయాలి

కొత్తగూడెం బస్టాండులో మేడారం జాతర బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే: మేడారం జాతరకు వెళ్ళే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ రవాణా వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకాన్ని కలిగించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం బస్టాండ్ లో మేడారం జాతరకు ప్రయాణ సౌకర్యం కల్పించే ప్రత్యేక బస్సులను ఆదివారం కూనంనేని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం రిబ్బన్ కట్ చేసి సేవా శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జాతరకు 140 బస్సులు ఏర్పాటు చేసినప్పటికి భక్తుల రద్దీ పరిగణలోకి తీసుకొని స్థానికంగా ఉండే ప్రైవేటు బస్సులను అద్దెప్రాతిపదికన వినియోగించుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రయాణ పాంగణంలో ముమ్మరంగా పారిశుద్ధ్యపనులు చేపట్టడంతోపాటు విద్యుత్, నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. డిపో అధికారులతోపాటు, సిబ్బంది వారం రోజులపాటు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించాలని తద్వారా మేడారం జాతరకు ఉత్తమ సేవలందించిన డిపోగా పేరు తేవాలని సూచించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకంలోని మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మేడారం జాతర ప్రత్యేక బస్సులకు కూడా అమలు చేయడం అభినందనీయమని, ఈ సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి నష్టపోవద్దని, సురక్షిత ప్రయాణంకోసం ఆర్టీసి సేవలను ఆశ్రయించాలని కోరారు. కొత్తగూడెం డిపో పరిధిలో 30 ఆర్టీసి సంస్థ బస్సులు మరో 34 ప్రైవేటు బస్సులు ప్రయాణ సేవలు అందిస్తున్నాయని, వీటి సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, డిపో మేనేజర్ వెంకటేశ్వర రావు, ఫోర్మెన్ రాంబాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సునిత, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, కె.రత్నకుమారి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జర్పుల ఉపేందర్, యు.హరీష్, నాయకులు గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ భూముల్లో అక్రమంగా కొనసాగుతున్న ఇటుక బట్టి మాఫియా

అధికారుల అండదండతోనే కొనసాగుతుందని అనుమానాలు

పట్టించుకోని అధికారులు

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 18: నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మండల్ టెంబరేణి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు మాఫియా సాగుతుంది ఒకవైపు ఇటుక బట్టీలు పనిచేసే శ్రామికుల శ్రమ దోపిడీ చేస్తూనే పబ్బం గడుపుతున్నారు. ఏ టువంటి పర్మిషన్లు లేకుండా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. ఇటుక బట్టి పెట్టాలి అంటే సంబంధిత గ్రామపంచాయతీ నుండి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. కానీ వారిచ్చే పర్మిషన్లకు తూట్లు పొడుస్తూ ఇటుక యాజమాన్యాలు ఇష్టం వచ్చినట్టు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఏదేచ్ఛంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన వారు మౌనంగా ఉండడంతో తమ ఇష్టం వచ్చినట్టు నిర్వహిస్తున్నారు. లేబర్ కు ఇన్సూరెన్స్ కూడా లేకపోవడం సంబంధిత డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో శ్రామికుల ఆరోగ్య పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది అంతేకాకుండా ఊరికి చాలా దూరంలో ఉండడంతో వారి బాధ ఎవరికి చెప్పాలో తెలియక ఎంతో మనోవేదనకు గురి అవుతున్నారు. వారికి కనీస అవసరాలు లేకపోవడం రాత్రి సమయంలో సరైన కరెంటు కూడా లేకపోవడంతో నాన్న ఇబ్బందులు పడుతున్నరు. ఇటుకబట్టల నిర్వహణకు సంబంధిత ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ నుండి కమర్షియల్ ల్యాండ్ పర్మిషన్ శ్రామికుల కోసం వసతి గృహాలు అలాగే బాత్రూం సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇవేవీ పట్టనట్టు కేవలం వారి పబ్బం కడుక్కోవడానికి మాత్రమే కూలీలను ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. కొన్ని ఇటుకబట్టిలో కట్టెలతో కాల్చడంతో ఎలాంటి పర్మిషన్ లేకుండా ఏదేచ్ఛంగా ఈ దందా. కొనసాగుతుంది. దీనిపై అటవీ శాఖ వారు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ప్రభుత్వానికి ఒక్క రూపాయి చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. రెవెన్యూ శాఖ మైనింగ్ శాఖ నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా పుట్టగొడుగుల్లా ఇటుక మాఫియా కొనసాగుతున్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇటిక బట్టలు పనిచేసే శ్రామికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం ఊరికి దూరంలో వీరిని ఉంచడంతో వీరి అవసరాలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక వారిలో వారే కుమిలిపోయే పరిస్థితి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కూలీలకు సంబంధిత కలెక్టర్ ఆఫీసులో పర్మిషన్స్ తో పాటు లేబర్ ఇన్సూరెన్స్ చేయించాల్సి ఉంటుంది కానీ ఇవేవీ పట్టనట్టు వ్యవహరిస్తుండడం తో అధికారులు స్పందించాలని కూలీలు కోరుతున్నారు. అక్కడ పనిచేసే కూలీల పిల్లలు కూడా అందులో పనిచేయడంతో వారి ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుంది . వారిని దగ్గరలో ఉన్న స్కూల్లో చేర్పించి విద్యను అందించాల్సిన యాజమాన్యాలు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.ఇప్పటికైనా అధికార యంత్రాంగం వీటిపై దృష్టి సారించి అక్రమంగా వెలిసిన ఇటుక బట్టిలను నివారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ముత్తూట్ ఫైనాన్స్ ఈనెల 22 బంపర్ ఆఫర్

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 18: నిర్మల్ పట్టణ పరిధిలో గల ఓల్డ్ బస్టాండ్ నియర్ మోహన్ ఎలక్ట్రానిక్స్ గల ముత్తూట్ ఫైనాన్స్ వారి మెగా ఆఫర్ ఫైనాన్స్ మేనేజర్ వెంకటరమణ, అసిస్టెంట్ మేనేజర్లు, మాట్లాడుతూ నిర్మల్ మున్సిపల్ ప్రజలకు తెలియజేస్తున్నది ఏమనగా "గోల్డ్ లోన్ "మెగా బంపర్ ఆఫర్ ఈనెల 22 తేదీ నాడు నిర్వహిస్తున్నామని తెలిపారు ఎవరైనా కూడా 40 వేల పైన గోల్డ్ లోన్ తీసుకున్నవారు ఉంటే కనుక వారికి ఆకర్షణ ఏమైనా బహుమతి "చీర" ను ఉచితంగా ఇస్తున్నామని ఈ ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ వారి ప్రత్యేక బృందం పాల్గొన్నారు.

తూప్రాన్ మండల ఆర్.ఎం.పి & పి.ఎం.పి ల అసోసియేషన్ అధ్యక్షునిగా డాక్టర్ అప్సర్.

ప్రజాప్రతినిధుల అభినందనలు సన్మానం

మెదక్ తూప్రాన్ ఫిబ్రవరి 18 వాయిస్ టుడే ప్రతినిధి :- మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆర్ఎంపీ & పి. ఏం. పి. ల అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతనంగా ఆర్.ఎం.పి మరియు పి.ఎం.పి అసోసియేషన్ తూప్రాన్ మండల అధ్యక్షుడిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు డాక్టర్ అఫ్సర్ ను అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. వీరితోపాటు ఉపాధ్యక్షులుగా డాక్టర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి, డాక్టర్ నగేశ్, కోశాధికారిగా చిరంజీవి కార్యక సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం అప్సర్ మాట్లాడుతూ నిరంతరం వైద్య సేవలో నిమగ్నమై ఉన్న మాకు ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలని మేము సైతం పేదల పేద ప్రజలకు సేవ చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని, అతి తొందరలోనే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కలిసి మా సమస్యలు వివరిస్తామని , ఆర్ఎంపీ డాక్టర్స్ పేషెంట్లకు ఆపద వస్తే వైద్యం అర్ధరాత్రి సహాయ సహకారాలు అందించే వ్యక్తులని అందుకే ఆర్ఎంపి పి.ఎం.పి డాక్టర్లకు అంత గుర్తింపు వచ్చిందని మెదక్ జిల్లా వ్యాప్తంగా మా యూనియన్ నాయకులందరం కలిసికట్టుగా ఉండి ఐక్యతతో ఉందామని మన హక్కులను సాధించుకుందామని , ఐక్యమత్యమే మహాబలమని మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి మరియు, పి.ఎం.పి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తమను ఆపే వారే లేరని ధీమా...

శాఖల మధ్య సమన్వయ లోపం

పట్టించుకోని మైనింగ్ అధికారులు రాజకీయ నాయకులు

పల్లెల్లో బహిరంగంగా వేలం పాట సొమ్ము చేసుకుంటున్న వీడిసిలు

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 18: ముధోల్ నియోజకవర్గం లో బైంసా మండల్ పరివాహక ప్రాంతాల్లో ఏదేచికంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది అధికార యంత్రాంగానికి ఎన్నిసార్లు ఫోన్లో సంప్రదించినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని చెప్పవచ్చు. బైంసా పరిసర ప్రాంతాలతో పాటు పట్టణంలో విపరీతమైన డిమాండ్ ఉండడంతో అడ్డు అదుపు లేకుండా అక్రమార్కులు రాత్రి పగలు తేడా లేకుండా చెరువులు కుంటలు వాగులు అని తేడా లేకుండా ఇసుకను తవ్విస్తున్నారు. తమ గ్రామ సమీపంలో నుండి వాగు ప్రవహిస్తుంది అని. గ్రామానికి పూర్తి అర్హత ఉందని గ్రామ అభివృద్ధి కమిటీల రూపంలో మార్చుకొని అనాధికారికంగా రసీదు చింపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై పోలీస్ శాఖ వారు గానీ మైనింగ్ శాఖ రెవెన్యూ శాఖ వారు స్పందించకపోవడంతో తమ ఇష్టం వచ్చినట్టు నడిపిస్తున్నారు. బైంసా మండలంలోని ఎగ్గం కోతులుగాం బిజ్జూర్ మాటేగాం పెండ్పీలీ. వట్టోలి వంటి గ్రామాల నుండి. వందల ట్రాక్టర్ల రూపంలో ఇసుకను తరలిస్తున్నారు. కొన్నిచోట్ల ఇసుకను వందల ట్రాక్టర్ల రూపంలో డ్రంపులు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడంతో పలు అనుమానాలకు అవకాశం కల్పించినట్టు అవుతుంది.

అంతా విడిసి కనుసనల్లోనే

గ్రామాల సరిహద్దు గుండా ప్రవహిస్తున్న వాగులపై ఆ గ్రామాలు గుత్తాధిపత్యం చెలాయిస్తూ అనధికారికంగా వేలంపాట నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నాయి. గ్రామం పేరు మీదగా రసీదు ఏర్పాటు చేసి రసీదును ఇస్తూ ట్రాక్టర్లకు అనుమతినిస్తున్నారు. ఈ విడీసీలు ఇసుకకే కాకుండా. కూలింగ్ షాపులకు బెల్ట్ షాపులకు అడ్డగా మారి గ్రామాభివృద్ధి పేరిట వసూలు చేస్తున్నాయి. పూర్తిస్థాయిలో గ్రామ అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారంటే అది కూడా లేకుండా పోతుంది. గ్రామంలో లక్ష ల రూపాయలను టెండర్ల పేర్లతో నిర్వహించి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు ఇప్పటికైనా అధికార యంత్రాంగం వీటిపై దృష్టి సారించి అక్రమార్కులపై ఉక్కు పాదం మోపితే తప్ప ఇలాంటివి చర్యలు మరోసారి జరుగవని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖ అధికారులు హాజరు కావాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 18) 19వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, సమస్యలపై ఫిర్యాదులు అందచేయు ప్రజలు ఉదయం 9.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందచేయాలని కలెక్టర్ సూచించారు.

కాలువలో ట్రాక్టర్ బోల్తా ఒకరికి గాయాలు

అశ్వాపురం, ఫిబ్రవరి 18:(వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామ శివారులో గల సీతారామ ప్రాజెక్ట్ కాలువలో ఆదివారం ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు గాయాలు అయ్యాయి. గాయాలైన డ్రైవర్ ను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

పరిశోధనల పట్ల అవగాహన పెంచుకోవాలి

ఎల్ బి నగర్ ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే) విద్య అంటే కేవలం మార్కుల సాధనే కాదని జ్ఞానం, నూతన పరిశోధనల పట్ల జిజ్ఞాస పెంచుకోవాలని గడ్డి అన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు స్వేచ్ఛగా ఆలోచించే విధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు దిశా నిర్దేశం చేయాలన్నారు. ఆదివారం సుమీద మోడల్ స్కూల్ సైన్స్ ఫెయిర్ కార్యకమం ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ప్రిన్సిపాల్ చెల్లా క్రాంతి కుమార్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు దాసరి జయ ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గిరిజనులకు మ్యాక్స్ సంస్థ ద్వారా అన్ని వసతులు కల్పించుటకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం

ఖమ్మం ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి18) నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులకు జీవనోపాధి పెంపొందించుకొని జీవించడానికి ఐటీడీఏ ద్వారా వృత్తి శిక్షణలు ఇప్పించడంతోపాటు మ్యాక్స్ సంస్థ ద్వారా వారికి అన్ని రకాల వసతులు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఖమ్మం జిల్లా ఇన్చార్జి శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై చదువులు చదవలేక డిగ్రీ ఇంటర్ పదవ తరగతి వరకు చదువుకున్న గిరిజన యువతి యువకులు శిక్షణలో తీసుకొని వారి కుటుంబాలను పోషించుకోవడానికి జిల్లా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ మరియు ఐటీడీఏ వైటిసి ద్వారా వివిధ రకాల శిక్షణలో ఇవ్వడం చాలా సంతోషమని దానిలో ముఖ్యమైనది న్యాక్ సంస్థ ద్వారా నిష్ణాతులైన ఫ్యాకల్టీలచే ప్రత్యేక శిక్షణలు ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని అన్నారు. దీనిలో భాగంగా భద్రాచలం మధిర కొత్తగూడెం ఖమ్మం ఇల్లందు మండలాలలో యువతకు శిక్షణ ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించాలని ఆయన అన్నారు. అలాగే 1975వ సంవత్సరంలో గిరిజనుల అభివృద్ధి కొరకు ఐటీడీఏలు ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యంగా పౌలు భూముల పట్టాలు రైతుబంధు రైతు భరోసా గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పించి గిరిజనుల అభివృద్ధికి పాటుపడాలని అలాగే జిల్లా అభివృద్ధి కొరకు త్వరలో నిధులు మంజూరు చేస్తామని ఆ నిధులతో గిరిజన గ్రామాల అభివృద్ధితోపాటు నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఆ దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని అందుకు శాసనసభ్యులు అధికారులు సమన్వయంతో గిరిజనుల కొరకు గిరిజన గ్రామాలలో పోడు భూముల సమస్య గిరిజన రైతులకు సబ్సిడీపై కరెంటు బోర్లు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆ దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు.

బూర్గంపాడులో ఘనంగా జాతీయ పెన్షనర్స్ డే వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి18: బూర్గంపాడు మండల కేంద్రమైన బూర్గంపాడులో ఆదివారం తెలంగాణ రిటైర్డ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ యూనియన్ బూర్గంపాడు శాఖ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగస్తులు కేసుపాక రాములు, వీర లింగయ్య, షబ్బీరున్ని సా బేగం, అనసూయ లను ఘనంగా పూల మాలలతో శాలువాలతో సన్మానించి సత్కరిం చారు. బూర్గంపాడు ఎస్బిఐ మేనేజర్ కె.ప్రద్యు మ్న , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యో గుల సంఘం జిల్లా అధ్యక్షులు ఇ. జి.ఆర్. వెస్లీ లను సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్బిఐ మేనేజర్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగస్తులకు, పెన్షన్ దారులకు కావలసిన లోన్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి బూర్గంపాడు యూనిట్ అధ్య క్షులు మహమ్మద్ ఖాసిం అధ్యక్షత వహించా రు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి కేసుపాక రాములు, సీనియర్ పాత్రికేయులు తోకల మోహన్ రావు ,సహ అధ్యక్షులు ఎం.జె. విల్సన్, బి సువర్ణరత్నం, సిహెచ్ నాగేశ్వరరావు, వివిధ మండలాల యూనిట్ అధ్యక్ష, కార్య దర్శులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కుటుంబాల సంక్షేమానికి పాటుపడాలి

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 18) గిరిజన సంక్షేమానికి మరియు గిరిజనుల అభివృద్ధికి చాలా రోజులుగా సేవ చేసే అవకాశం ప్రజాప్రతినిధులకు అధికారులకు కల్పించడం చాలా శుభసూచకమని ఆ దిశగా మనం గిరిజన కుటుంబాల సంక్షేమానికి పాటుపడాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరములో ఏర్పాటుచేసిన ఐటీడీఏ పాలకవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో తాగునీరు కరెంటు రోడ్డు సౌకర్యం గిరిజన విద్యార్థిని విద్యార్థులకు నాణ్యత గల విద్య అందిస్తే గిరిజన కుటుంబాలు అభివృద్ధిలోకి వస్తాయని ఆ దిశగా అధికారులు చాలా కష్టపడి పనిచేసి గిరిజనుల మెప్పు పొందినప్పుడే మీరు చేసే పనికి సంతృప్తికరంగా ఉంటుందని ఆయన అన్నారు. కొండ రెడ్ల కుటుంబాలు నివసించే ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రస్తుతం అశ్వరావుపేట మండలంలో పూసుకుంట గోగులపూడి గ్రామాలలో అధిక శాతం కొండరెడ్ల కుటుంబాలు ఉన్నాయని ఆ కుటుంబాలపై ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పిస్తే సమస్య అనేది చాలా వరకు తీరిపోతుందని అలాగే గిరిజన విద్యార్థిని విద్యార్థుల కొరకు రెసిడెన్షియల్ పాఠశాలలో ఆశ్రమ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తే విద్య అనేది అభివృద్ధి చెందుతుందని అందుకు నియోజకవర్గాల వారీగా శాసనసభ్యులు మీ పరిధిలోని గ్రామాల ముఖ్యంగా గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా విద్యా వైద్యం గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు ఫారెస్ట్ కు సంబంధించిన భూ సమస్యలు గిరిజన రైతుల కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సబ్సిడీ పథకాలు ట్రైకార్ ద్వారా గిరిజన యువతి యువకులకు అందజేసే పథకాలు సకాలంలో అందిస్తే గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందడమే గాక భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రాకుండా వారి కుటుంబాలను పోషించుకుంటారని ఆయన అన్నారు.

శివగంగా కాలనీలో సిసి కెమెరాలు ప్రారంభం

ఎల్ బి నగర్ ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే) కొత్తపేట డివిజన్ శివగంగా కాలనీ, శ్రీ శివగంగా కాలనీలో సీసీ కెమెరాలు స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సీసీ కెమెరాలతో ఎటువంటి దొంగతనాలు, చెయిన్ స్నాచింగ్ లాంటివి జరగకుండా అరికట్టే వీలుందన్నారు. ఎవరైనా ఎలా%శీ%టి దోపిడీకి పాల్పడిన సీసీ కెమెరా ఆధారంగా త్వరగా పట్టుకోవచ్చునని కాలనీలో ఎది జరిగిన కెమెరా నుండి చూసే వీలుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అంబాల మల్లేష్, కరుణాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాహుల్ గౌడ్, కోర్లపల్లి స్వామి, రమేష్ చారి, శంకర్, సుందర్ నారాయణ, అశ్విన్ సింగ్, శివ నేత, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

రుద్రంగి, ఫిబ్రవరి18 వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన కోమలత అనే విద్యార్థిని ఈ నెల 11న నెరేళ్ళ గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష రాసి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు ఆటో ఢీకొనడంతో కొమలత ఎడమ కాలు కి తీవ్ర గాయమై కరీంనగర్ లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. అయితే విద్యార్థినిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేకపోవడంతో నా కలం అక్షర సత్యం ఫేస్బుక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా విరాళాలు సేకరించారు. సేకరించిన విరాళాలు ఆదివారం నా కలం అక్షర సత్యం జనరల్ సెక్రటరీ లక్కకుల శ్రీనివాస్ స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ చేతుల మిదిగా కొమలత తండ్రి భూమయ్యకు 42,000/- రూ, అందించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై మాట్లాడుతూ... నిరుపేద కుటుంబానికి చెందిన కొమలత కు అండగా నిలిచిన నా కలం అక్షర సత్యం టీం సభ్యులను అభినందించారు.

నా కలం అక్షర సత్యం ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ లక్కకుల శ్రీనివాస్ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబానికి చెందిన ముద్దలా భూమయ్య కూతురు వైద్యానికి తమ వంతుగా బొల్లి కుమార్ 5000, సింగిరెడ్డి ప్రియ వెంకట్ రెడ్డి గార్లు -5000/-, దండిగపు రవి - 5000/-, కామెండర్ బ్యాచ్ వారు 5000/- తో పాటు ఇతర దాతలు తమకు తోచిన సహాయం చేసారు. అలాగే మానాల గ్రామానికి చెందిన జక్కు గంగాధర్ తన మిత్రుల ద్వారా 34,000 రూ, విరాళాలు అందించి కొమలత కుటుంబానికి ఆసరాగా నిలిచారు. కొమలత వైద్యానికి దాతలుగా పంప్పిన వారికి అలాగే జక్కు గంగాధర్ కు బాధిత కుటుంబ సభ్యుల తరుపున, నా కలం అక్షర సత్యం ఫౌండేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి నా కలం అక్షర సత్యం ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి అశోక్, బొల్లోజి రవి కుమార్,తూమ్ జెలందర్, సుమన్, జక్కు గంగాధర్, అంగారకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడాకారులకు క్రీడ దుస్తులను బహుకరించిన రాజశేఖర్

సైదాపూర్ (వాయిస్ టుడే): గ్రామీణ స్థాయి క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలని మణికంఠ మోడ్రన్ రైస్ మిల్ యాజమాని ఉడిగె రాజశేఖర్ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో ముత్యాల గాంధీ యాదవ్ నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో దుద్దెనపెల్లి గ్రామ క్రీడాకారులు పాల్గొన్నారు. వారికి దాదాపు 20వేల రూపాయాల విలువ చేసే క్రీకెట్ క్రీడా దుస్తులను రాజశేఖర్ బహుకరించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ గ్రామంలో రైస్ మిల్ పేరు మీద అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాజశేఖర్ దంపతులు, తమను ప్రోత్సహిస్తున్న రాజశేఖర్ కు ధన్యావాదాలు తెలిపారు. క్రీడాకారులకు అండగా ఉంటానని ఆటల్లో క్రీడా స్ఫూర్తిని చాటలన్నారు. నిత్యం ఫోన్లతో కుస్తీ పడకుండా క్రీడాల్లో పాల్గొని మానసికోల్లాసాన్ని పొందాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిన గెలిచిన ముందుకు వెళ్తూనే ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీం క్రీడాకారులు అజేయ్, సృజన్ రెడ్డి, సుంకరి సాయి, రాహుల్ గౌడ్,చందా వెంకటేష్,మహేందర్,మౌటం రాజు,సంతోష్ శ్రీ కాంత్,శ్రీనివాస్ రెడ్డి, అనిల్ పటేల్, చందా శ్రీకాంత్ హరివర్ధన్,పోతిరెడ్డి సురేష్, ప్రశాంత్,రాజు, వేముల శ్రీనివాస్,మహేందర్ రెడ్డి,శ్రీనివాస్, సురేష్, శ్రీనివాస్ శ్రీ పతి, ప్రవీణ్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కుప్పకూలిన ఆటోడ్రైవర్

గిరాకీ లేక ఉపాధి కోల్పోవడంతో మనోవేదన

ఛాతినొప్పితో పూదరి రమేశ్ హఠాన్మరణం

కరీంనగర్ జిల్లా దుర్శేడ్‌లో విషాద ఘటన

కరీంనగర్ రూరల్: ఫిబ్రవరి 18: రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల మరణాలు ఆగడం లేదు. గిరాకీ లేక పూట గడవక గుండెపోటుతో మరణిస్తున్నారు. ఈ రెండు నెలల వ్యవధిలోనే పదుల సంఖ్యలో ఆటో డ్రైవర్లు ప్రాణాలు విడిచారు. తాజాగా కరీంనగర్ జిల్లాలో ఓ ఆటో డ్రైవర్ గుండెపోటుతో కుప్పకూలాడు. కరీంనగర్ జిల్లా దుర్శేడ్‌కు చెందిన పూదరి రమేశ్‌గౌడ్ (40) పదహారేండ్లుగా ఆటో నడుపుతూ భార్యాబిడ్డలను, వృద్ధులైన తల్లిదండ్రులను పోషించుకుంటున్నాడు. కాంగ్రెస్ సర్కారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటోలో జనాలు ఎక్కడంలేదు. దీంతో నెలవారి కిస్తీలు కూడా చెల్లించడంలేదు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురుకావడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఏడు గంటలకు ఛాతీలో నొప్పివస్తుందంటూ ఇంట్లోనే కుప్పకూలాడు. కుటుంబసభ్యులు గమనించి దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో కన్నుమూశాడు. ఇంటి పెద్దదిక్కు మృతితో తల్లిదండ్రులు లచ్చవ్వ, మల్లయ్య, భార్య స్వరూప, కొడుకులు అరుణ్, తరుణ్ భోరున విలపించారు. తమకు దిక్కెవరూ అంటూ కన్నీరుమున్నీరయ్యారు.

స్వయంభు సమ్మక్క సారలమ్మలకు ఘనంగా బోనాలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి

పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించిన 5గ్రామాల ప్రజలు, భక్తులు

21నుండి 25వరకు జరిగే జాతరకు ఏర్పాట్లు పూర్తి

సైదాపూర్ (వాయిస్ టుడే):మండలంలోని వెన్నంపల్లి గ్రామంలోని గుట్ట వద్ద వెలిసిన స్వయంభూ సమ్మక్క సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జాతర కమిటి గౌరవ అధ్యక్షులు సారబుడ్ల రాజిరెడ్డి,అబ్బిడి కొండల్ రెడ్డి, అధ్యక్షులు పైడిమల్ల తిరుపతిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21నుండి 25వరకు జరిగే స్వయంభూ సమ్మక్క సారలమ్మ జాతరలో వెన్నంపల్లి, అరెపల్లి, సోమారం, లస్మన్నవల్లే, ఎక్లస్ పూర్ గ్రామాల ప్రజలతో పాటు చుట్టు పక్కల గ్రామాల అన్ని వార్గల ప్రజలు జాతరలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని,జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం సమ్మక్క సారలమ్మలకు బోనాలను పెద్ద ఎత్తున నిర్వహించి,గద్దె నిర్మాణం కోసం పూజలు నిర్వహించినట్లు చెప్పారు. భక్తుల పునకాల మధ్య గద్దెల వద్దకు చేరుకోని వారు చెప్పిన ప్రకారం సమ్మక్క,సారలమ్మ వెలిసిన చోటే గద్దెలను నిర్మించనున్నట్లు చెప్పారు. గత రెండు సంవత్సరాల క్రితం స్వయంభూగా వెలిసిన సమ్మక్క సారలమ్మ అభివృద్ధి కోసం భక్తులు, ప్రజలు విరాళాలు అందివ్వాలని వారు కోరుతున్నారు. ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి లు సమ్మక్క సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవార్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బిడి పద్మ రవీందర్ రెడ్డి, గ్రామపంచాయితీ కార్యదర్శి పోతిరెడ్డి నరెందర్ రెడ్డి, కమిటి ఉపాధ్యాక్షులు పైడిమల్ల అరవింద్ కుమార్,మోలగురి వెంకటయ్య, గుర్రాల మహేందర్ రెడ్డి, పెసరు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శులు సందునపట్ల రవీందర్ రెడ్డి, మరుపాక తిరుపతి, కోశాధికారి కంది ప్రసాద్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా వెంగళ రవి, సంగాల తిరుపతి, బొద్దుల తిరుపతి, కార్యవర్గ సభ్యులు మొలుగురి రవీందర్, మొలుగూరి సంపత్, ఇజ్జగిరి సురేష్, గుంటి అయిలయ్య, ఆనగోని శ్రీనివాస్, కొట్టె వెంకట రెడ్డి, గొంగళ్ల రవి,దొకిడి తిరుపతి, రేగుల సురేష్, గడ్డం శ్రీనివాస్, గడ్డం అబ్బయ్య, కొలే యాదగిరి, కొంపల్లి రాంరెడ్డి, బిన నర్సయ్య,పసిక సంవత్ రెడ్డి,మొలుగురి అయిలయ్య తీగల రమేష్,బండి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

హిడ్మా సొంతూరులో జాతీయ జెండా రెపరెపలు

చర్ల, ఫిబ్రవరి 18: మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నాయకుడు, ఆ పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు మడివి హిడ్మా అలియాస్ సంతోష్ సొంత ఊరైన పూవర్తి దండకారణ్యంలో ఆదివారం జాతీయ జెండా రెపరెపలాండింది. ఇంతకాలం ఎర్రజెండాలు కనిచించిన చోట ఎట్టకేలకు జాతీయ జెండా ఎగిరింది. ఛత్తీసగఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా జేగురుకొండస్టేషన్ పరిధిలో ఈ పూవర్తి గ్రామం ఉంది. సీఆర్‌పీఎఫ్ క్యాంపు ఏర్పాటు సందర్భంగా తొలిసారి గ్రామంలో జాతీయ జెండాను ఎస్పీ కిరణ్ చవాన్ ఎగుర వేశారు. మావోయిస్టు కంచుకోటలాంటి ఈ ప్రాంతంలో... హిడ్మాను పట్టుకొవడమే లక్ష్యంగా క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. పలు ఘటనల్లో వందల మంది పోలీసులను హతమార్చిన హిడ్మా తలపై సుమారు 45 లక్షల రివార్డు ఉండటం గమనార్హం.

పోలీసు అధికారిని హత్య చేసిన మావోయిస్టులు ?

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 18: ఛత్తీసగఢ్ బీజాపూర్ జిల్లాలో ఆదివారం సీఎఎఫ(ఛత్తీసగఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్) నాలుగో బెటాలియన్‌కు చెందిన కమాండర్ తేజూరామ్ బూర్యను మావోయిస్టులుగా భావిస్తున్న కొందరు వ్యక్తులు పట్టపగలే హత్య చేశారు. దర్భ వారాంతపు సంతలో విధులు నిర్వర్తిస్తుండగా గ్రామీణుల వేషంలో ఉన్న కొందరు వ్యక్తులు ఇన్‌స్పెక్టర్ మెడపై పదునైన ఆయుధంతో దారుణంగా పొడిచి హత్య చేశారు. మావోయిస్టు స్మాల్ యాక్షన్ టీంకు చెందిన వ్యక్తులే ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ విషయాన్ని ధ్రువీకరించారు.

సీతక్క మీటింగ్‌లో పవర్ కట్

20 నిమిషాలపాటు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

చీకట్లోనే కొనసాగిన ప్రసంగం

కాంగ్రెస్ సర్కార్ పవర్ పాలసీ తీరిది

వరంగల్, ఫిబ్రవరి 18: కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కోతలు నిత్యకృత్యంగా మారాయి. సాక్షాత్తూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్న ముఖ్యమైన సమావేశంలోనే 20 నిమిషాలు కరెంటు పోయింది. హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతుండగా 20 నిమిషాలు కరెంటు కట్ అయ్యింది. వరంగల్ నడిబొడ్డున ఉన్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియం ఏరియాలో ఆదివారం మంత్రి పాల్గొన్న కార్యక్రమంలోనే కరెంటు పోవడంపై పలువురు సర్కార్ తీరును తప్పుబట్టారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక తరపున మంత్రి సీతక్కకు నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేశారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎఫ్ఐఆర్ నమోదైన వారినే కాకుండా కేసులు నమోదుకాని ఉద్యమకారులు ఎంతో మంది ఉన్నారని, వీరిని ఉద్యమకారులుగా గుర్తించాలని కోరారు. ఉద్యమకారుల వేదిక ప్రతిపాదనలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారుల ఆకాంక్షలను గుర్తించి, వారి ఆశయాలను అమలుకు కృషి చేస్తామని చెప్పారు. మంత్రి సీతక్క అధికారులతో ఫోన్లో మాట్లాడగా చివర్లో కరెంట్ రావడంతో అందరూ చప్పట్లు కొట్టారు.

మేడారానికి గాలిమోటార్లోనూ..

21 నుంచి 25వ తేదీ దాకా హెలికాప్టర్ సేవలు

తుంబీ ఏవియేషన్, రాష్ట్ర సర్కారు సహకారంతో హెలిటాక్సీ సంస్థ ఏర్పాటు

రూ.95,833తో హైదరాబాద్ నుంచి వెళ్లిరావొచ్చు

హన్మకొండ నుంచైతే రూ.28,999 టికెట్

మేడారానికి గాలిమోటార్లోనూ..

21 నుంచి 25 వరకు హెలికాప్టర్ సేవలు..

95,833తో హైదరాబాద్ నుంచి వెళ్లిరావొచ్చు

హనుమకొండ నుంచైతే రూ.28,999

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 18: మేడారం మహా జాతరకు వెళ్లాలనుకుంటున్నారా? రోడ్డు, రైలు మార్గాల ద్వారా ట్రాఫిక్, రద్దీని తట్టుకొని గంటలకొద్దీ ప్రయాణం అని జంకుతున్నారా? కాస్త ఖర్చుకు వెనుకాడకపోతే.. ఈ ఇబ్బందులేవీ లేకుండా మేడారానికి అట్టే వెళ్లి.. ఇట్టే రావొచ్చు! వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ దర్శనం కోసం మేడారానికి వెళ్లాలనే భక్తుల కోసం హెలికాప్టర్ సేవలూ అందుబాటులోకొచ్చాయి. హెలిటాక్సీ సంస్థ తెలంగాణ ప్రభుత్వం, బెంగళూరుకు చెందిన తుంబీ ఏవియేషన్ సహకారంతో హెలికాప్టర్ సేవలను అందించేందుకు సిద్ధమైంది. జాతర మొదలయ్యే ఈనెల 21 నుంచి 25వ తేదీ దాకా హెలికాప్టర్ సేవలు అందించనుంది. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుండటంతో హైదరాబాద్ నుంచి వరంగల్, ములుగు, మేడారానికి వెళ్లే దార్లు ట్రాఫిక్‌తో నిండిపోతున్నాయి. హనుమకొండ నుంచే రోడ్డు మార్గం ద్వారా మేడారానికి వెళ్లేందుకు 4-5 గంటలు పడుతుండటంతో జాతరకు త్వరగా వెళ్లి రావాలనుకునే భక్తులు హైదరాబాద్, హనుమకొండ నుంచి ఈ హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చు. అలాగే అక్కడ 7 నిమిషాల పాటు ఆకాశం నుంచి జాతరను వీక్షేందుకు 'జాయ్‌రైడ్'ను కూడా హెలిటాక్సీ ఏర్పాటు చేసింది.

టికెట్ల వివరాలను ఆ సంస్థ ఆదివారం వెల్లడించింది. హనుమకొండ- మేడారం-హన్మకొండ షటిల్ సర్వీసుల్లో ఒక్కరికి రూ.28,999 టికెట్ ధర ఉంది. ఈ ప్రయాణంలో భక్తులు హనుమకొండ నుంచి బయలుదేరి మేడారానికి హెలికాప్టర్‌లో దిగొచ్చు. అక్కడ వీఐపీ దర్శనం అనంతరం తిరిగి హనుమకొండలో దింపుతారు. 20 నుంచి 30 నిమిషాల్లో హనుమకొండ నుంచి మేడారానికి తీసుకెళ్లే విధంగా ఏర్పాట్లు చేశారు. అలాగే మేడారంలో ఏరియల్ వ్యూ (జాయ్‌రైడ్) కింద 7 నిమిషాలపాటు గాలిలో తిప్పేందుకు ఒక్కొక్కరికి రూ.4,300 తీసుకుంటారు. హైదరాబాద్ నుంచి మేడారానికి కూడా ప్యాకేజీని ప్రకటించారు. ఆరు సీట్ల సామర్థ్యం కలిగిన చాపర్‌లో ఒక్కరికి రూ.95,833 టికెట్ ధర ఉందని సంస్థ వెల్లడించింది. బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి హెలికాప్టర్‌ను నడిపించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. వివరాలకు 74834-32752, 94003-99999 నంబర్లలో సంప్రదించవచ్చుని సంస్థ తెలిపింది.

బయ్యారం ఎస్బీఐ ఏటీఎంలో చోరీ

29 లక్షల అపహరణ..

అంతరాష్ట్ర దొంగలుగా అనుమానం

బయ్యారం (మహబూబాబాద్ జిల్లా), ఫిబ్రవరి 18 : మహబూబాబాద్ జిల్లా బయ్యారం బస్టాండ్ సెంటర్‌లోని ఎస్బీఐ ఏటీఎంలో శనివారం రాత్రి భారీ చోరీ జరిగింది. అంతరాష్ట్ర దొంగల ముఠా గ్యాస్ కట్టర్‌తో ఏటీఎం మిషన్‌ను పగలగొట్టి రూ. 29.78 లక్షల డబ్బును ఎత్తుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న ఏఎస్పీ చెన్నయ్య, డీఎస్పీ తిరుపతి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్‌టీం పోలీసులు ఆనవాళ్లను సేకరించారు. ఈ ఘటనకు సంబంధించి ఆదివారం ఎస్పై ఉపేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీసీ టీవీ ఫుటేజీ ప్రకారం.. కారులో నలుగురు వ్యక్తులు వచ్చి బయ్యారం ఎస్బీఐ ఏటీఎం మిషన్‌కు కొంత దూరంలో ఆగారు. కొంతసేపు తర్వాత కారులో నుంచి ఓ వ్యక్తి దిగి, ఏటీఎం వద్దకు వెళ్లి గ్యాస్ కట్టర్‌తో మిషన్‌ను పగలగొట్టాడు. అందులోని రూ.29.78 లక్షల నగదు అపహరించినట్లు ఎస్పై ఉపేందర్ పేర్కొన్నారు. చోరీ తీరును బట్టి అంతరాష్ట్ర ముఠాగా అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు తెలిపారు. క్లూస్ టీం ద్వారా ఆనవాళ్లు సేకరిస్తున్నామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని వెల్లడించారు.